చేనేతల ధర్నా జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మంగళగిరి : చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద చేనేతల డిమాండ్ల సాధనకై జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ మంగళగిరి చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మగ్గాల షెడ్లలో ఉన్న కార్మికులను సొంత మగ్గాల మీద నేస్తున్న కార్మికులను కలిసి ఈ నెల 19వ తేదీన జరుగు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలో భాగస్వాములు కావాలని కోరారు. మీతో పాటు ఇతర కార్మికులను కూడా కలుపుకొని రావాలని 11 డిమాండ్లతో కూడిన కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, రామనాథం, పూర్ణచంద్రరావు, కూరపాటి కోటేశ్వరరావు, బత్తూరి మోహన్రావు, డోకుపర్తి రామారావు, భీమిశెట్టి తేదేరు, పిల్లలమర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీపై దాడి అమానుషం

విశాలాంధ్ర-ఫిరంగి పురం: కాకినాడ జిల్లా రౌతులపూడి మండల ఎంపీపీ ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన విజయలక్ష్మీపై గిరిజన నేతల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని గుంటూరుజిల్లా ఫిరంగిపురం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు షేక్ షహెలా నర్గీస్ మండిపడ్డారు. శుక్రవారం ఫిరంగిపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ రౌతులపూడి నూతన ప్రభుత్వ ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రం ప్రారంభోత్సవానికి ప్రొటోకాల్ ప్రకారం ఎంపీపీ, పిహెచ్సి చైర్మన్ విజయలక్ష్మికి సమాచారం అందించి గౌరవించిల్సిందిపోయి గిరిజన నేతలు,నాయకులు అకారణంగా ఎంపీపిపై దాడిచేయడం దారుణమైన చర్యగా గుర్తించి కారుకులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఫిరంగిపురం ఎంపిపి డిమాండ్ చేశారు.

టిడ్కో గృహాలకు తాగునీరు సరఫరా

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి టిడ్కో గృహ సముదాయంలో తాగు నీటిని సరఫరా చేసే మోటార్ మరమ్మతులకు గురికావడంతో తాగు నీటికి అంతరాయం ఏర్పడింది. దీనితో తాగునీటి కోసం టిడ్కో గృహాల నివాసితులు ఇబ్బంది పడుతున్నారు. పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెంటనే స్పందించారు. శుక్రవారం జలధార పేరుతో రెండు మంచినీటి ట్యాంకర్లను పంపించి మొత్తం 5 ట్రిప్పుల తాగునీటిని సరఫరా చేయించారు. వాటర్ ట్యాంకర్లను పంపి తాగునీటిని సరఫరా చేయించిన నారా లోకేష్కు టిడ్కో గృహ సముదాయంలోని నివాసితులు ధన్యవాదాలు తెలిపారు. మంచినీటి పునరుద్ధరణ జరిగే వరకు ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తామని మంగళగిరి పట్టణ పార్టీ అధ్యక్షులు దామర్ల రాజు తెలియజేశారు.

మలేరియా మాసోత్సవ ర్యాలి

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో శుక్రవారం పద్మశాలి పేటలో డాక్టర్ దివి కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో మలేరియా మాసోత్సవ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా అవగాహన సమావేశంలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నీటినిలువలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. దోమల వలన అనేక రకమైన వ్యాధులు వస్తాయని, ప్రజలు పరిశుభ్రతను పాటించాలని, వారికి వ్యాధి సోకిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో పరీక్ష చేయించుకొని మందులు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో జ్యోతి, సౌమ్య, శ్రీదేవి, శ్రీనివాసులు, ప్రసన్న, సునీత, శ్రీనివాసరావు, మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భాష్యం ప్రవీణ్ సహకారంతో ఐదు గురు వికలాంగులకు ట్రై సైకిల్ పంపిణీ చేశారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు షేక్ మేరా సాహెబ్ పట్టుదలతో ఈ ఐదుగురు వికలాంగులకు దగ్గర ఉండి సైకిల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ దించుకుని వెంకటేశ్వరరావు, మాజీ జడ్పిటిసి డప్పు మల్ల భాగ్య రావు, శ్రీకాంత్, గింజుపల్లి శివరాం ప్రసాద్, కుర్రి సుబ్బారెడ్డి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని నేడు నిరసనలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని కోరుతూ వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 17న ఉదయం 10 గంటలకు స్థానిక శంకర్ విలాస్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు జంగాల అజయ్కుమార్, పాశం రామారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల ఫలితంగా నిత్యజీవితావసర సరుకుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ ధరలు పెరిగి ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయి. నేడు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచి మోయలేని భారాలు మోపిందన్నారు. దీనికి వ్యతిరేకంగా జరిగే ఆందోళనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

చేనేతల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో చేనేతన్నలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మంగళగిరి ఆటోనగర్లో గల వారి కార్యాలయంలో నీ హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్ అడిషనల్ కమీషనర్ శ్రీకాంత్ ప్రభాకర్కి, ఆంధ్రప్రదేశ్ చేనేత ఐక్య కార్యచరణ కమిటీ కన్వీనర్, కో-కన్వీనర్లు వినతి పత్రం అందజేశారు. చేనేత వృత్తి పరిశ్రమ నేడు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వ సహాయ సహకారాలు ఎంతో అవసరమై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతన్న నేస్తం కింద మగ్గాలు ఉన్న చేనేత కార్మికులకు సంవత్సరానికి రూ. 24వేలు సమకూరుస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే ఈ పథకాన్ని నేతన్నలు అందరికీ వర్తింప చేయాలని, షెడ్యూల్లో నేత నేస్తున్న కార్మికులకు చేనేత ఉపవృత్తుల కార్మికులకు కూడా వర్తింపచేయాలని కోరారు. వీరందరిని కూడా నేతన్నలు లాగానే పరిగణించాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో చేనేత ఐక్య కార్యచరణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ హైకోర్టు న్యాయవాది వై కే, రాష్ట్ర కో-కన్వీనర్లు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, పిల్లలమర్రి బాలకృష్ణ, కూరపాటి కోటేశ్వరరావు, రామనాథం పరమేశ్వర, రావు, చిలువేరు గణేష్, డోకుపర్తి రామారావు తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న సురక్షా' సమన్వయంతో నిర్వహించండి: కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-గుంటూరు : జిల్లాలో ప్రజల ముగింటకు ప్రభుత్వ సేవలను, అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాలను అందించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న జగనన్న సురక్షా కార్యక్రమాన్ని అధికారులందరూ సమన్వయంతో ప్రణాళికా ప్రకారం సక్రమంగా ప్రతి గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. కలక్టరేట్లోని ఎస్ఆర్ శంకరన్ హాల్లో కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి జగనన్న సురక్షా కార్యక్రమంపై శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుబంధంగా జగనన్న సురక్షా కార్యక్రమాన్ని జూన్ 23 నుంచి జులై 23 వరకు ప్రతి గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో నిర్వహించాల్సి ఉందన్నారు. నెల రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు బృందంగా ఏర్పడి ప్రతి రోజు ఒక గ్రామ సచివాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో ఒక క్లస్టర్లోని వార్డు సచివాలయం వద్ద క్యాంపులు ఏర్పాటు చేసి ప్రభుత్వ సేవలకు సంబంధించి సర్టిఫికేట్లను మంజూరు చేయడం, అర్హత ఉన్న వారికి సంక్షేమ పథకాల లబ్ది కోసం అవసరమైన డాక్యుమెంట్ల మంజూరు, సాంకేతిక సమస్యలు పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. క్యాంప్ నిర్వహించడానికి ముందు రోజు నుంచే సచివాలయాల ఉద్యోగులు, వలంటీర్లు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను తెలుసుకొని, వారితో దరఖాస్తు చేయించాల్సి ఉంటుందన్నారు. జూన్ 19వ తేదీన సచివాలయ పరిధిలో వలంటీర్లకు జగనన్న సురక్షా కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులు అవగాహన కల్పించాలన్నారు. జేసీ రాజ కుమారి మాట్లాడుతూ అధికారులు సానుకూల వైఖరితో ప్రజల సమస్యలను సావధానంగా విని సాధ్యమైనంత వరకు వారి సమస్యలకు మెరుగైన పరిష్కారం అందించాలన్నారు. సచివాలయాల్లో అందించే 545 ప్రభుత్వ సేవలకు సంబంధించి అధికారులు పూర్తిస్థాయిలో అవగాహన కల్గి ఉండాలన్నారు. క్యాంపులలో ప్రభుత్వ సేవల కోసం అందించిన దరఖాస్తులను సాధ్యమైనంత వరకు తక్షణమే పరిష్కరించి ధృవపత్రాలు ప్రజలకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖర రావు, జడ్పీ సీఈఓ మోహన్ రావు, ఆర్డీఓ ప్రభాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం: పాపారావు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్ర ఆర్థికశాఖ కార్యదర్శి కేవీవీ సత్యనారాయణ విడుదల చేయకపోతే విజయవాడలోని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్రెడ్డి క్యాంప్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఆంధ్రప్రదేశ్ సర్పంచ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిలకలపూడి పాపారావు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక బ్రాడీపేటలో ఉన్న కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతీలలో చేసిన పనులకు బిల్లులు రాక సర్పంచ్లు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితికి వచ్చారని, ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి కేంద్రం పంపిన రూ.641కోట్లను తక్షణమే గ్రామ పంచాయితీల కొత్త అకౌంట్లో జమ చేసే విధంగా మంత్రి ఆర్థికశాఖ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు. అనంతరం అఖిల భారత పంచాయితీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ జాస్తి వీరాంజనేయులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయితీలకు రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులను తక్షణమే విడుదల చేసే విధంగా సీఎం వైఎస్ జగన్ ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుని పంచాయతీల బలోపేతానికి, అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా సర్పంచ్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ముప్పాళ్ళ మనోహర్ మాట్లాడుతూ ఆర్థికశాఖ కార్యదర్శి నిధులను విడుదల చేయకపోతే చిలకలపూడి పాపారావు ఆదేశాల ప్రకారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు వెనుకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తోకల సరోజినీ నరసింహారావు, సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆరుదల సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దశాబ్దాల తరబడి అతుకులు గతుకులుగా మారిన బ్రాడీపేట మెయిన్ రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఈ మేరకు ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి, నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు, ఎమ్మెల్యే మద్దాళి గిరిధర్, కార్పొరేటర్ ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి)లు మెయిన్రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అప్పిరెడ్డి మాట్లాడుతూ గత పాలకుల హయాంలో గుంటూరు మొత్తం గుంతలమయంగా మారిందన్నారు. వైఎస్ జగన్ నేతృత్వంలోని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరం అభివృద్ధి బాటలో పయనిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే బ్రాడీపేట 2వ లైనును పూర్తిగా ఆధునీకరించామనీ, 4వ లైన్ పనులు కూడా త్వరితగతిన పూర్తై స్థానిక వ్యాపారులు, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బ్రాడీపేట సర్వాంగ సుందరంగా ముస్తాబవుతుందన్నారు. నగర మేయర్ కావటి మనోహర్నాయుడు మాట్లాడుతూ నగరంలోని బ్రాడీపేట 4వ లైన్ ఎంతో ముఖ్యమైన ప్రాంతమని, దీన్ని అన్ని విధాల అభివృద్ధి చేయుటకు పక్కా ప్రణాళికలు రూపొందించినట్లు చెప్పారు. ఎమ్మెల్యే మద్దాళి గిరి మాట్లాడుతూ ఎమ్మెల్సీ అప్పిరెడ్డి, మేయర్ మనోహర్ల సహకారంతో బ్రాడీపేట ప్రగతి బాట పట్టినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బూసిరెడ్డి మల్లేశ్వరరెడ్డి, గీతా మందిరం ఛైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, అరవ తిమ్మరాజు, కార్పొరేషన్ ఈఈ సుందర రామిరెడ్డి, డీఈఈ రఫీక్, ఏఈ రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సూపరింటెండెంట్ ప్రసూనరెడ్డి బాధ్యతలు

విశాలాంధ్ర-తెనాలి : తెనాలి డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్గా బాధ్యతలు స్వీకరించిన డిఎల్ఆర్యస్జి ప్రసూనరెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఆ సందర్భంగా శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ప్రజలకు అందుబాటులో కొన్ని నూతన పథకాలు ఉన్నాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ రాష్ట్ర పౌరులకు ప్రత్యేక అవకాశాన్ని కల్పిస్తుందన్నారు. ఈ నెల 20న రాష్ట్రపతి ద్రౌపది ముర్మ జన్మదినం సందర్భంగా పోస్టల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులతో జన్మదిన శుభాకాంక్షలు ఆమెకు పంపుతున్నట్లు తెలిపారు. సమీప పోస్టాఫీసులో 10 రూపాయలు చెల్లించి ఆమెకు శుభాకాంక్షలు తెలుపవచ్చునని అన్నారు. ఎక్కువ లాభం కలిగే తపాల జీవితభీమ, గ్రామీణ తపాలజీవిత భీమా రివైవల్ మేళ జరుగుతుందని చెప్పారు. డివిజన్ ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని కోరారు. కేంద్రప్రభుత్వం మహిళలు, ఆడపిల్లలు ఆర్థికంగా నిలదొక్కుకోవడానికి వారి కోసం ప్రత్యేకంగా మహిళా సమ్మాన్ సేవింగ్స్ సర్టిఫికెట్ అనే స్కీంని ప్రారంభించా రని చెప్పారు. తపాలశాఖ వారు కొత్తగా మొదలు పెట్టిన డాక్ ఘర్ నిర్యాత్ కేంద్రం ద్వార మీరు తయారుచేయబడిన ఉత్పత్తులను ఇతర దేశాలకు ఎగుమతి చేసుకోవచ్చని సూచించారు.

చినరావూరులో రోడ్ల పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : పట్టణంలో 13వ వార్డులో రోడ్లు అధ్వనంగా ఉన్న స్థితిలో ఆ ప్రాంత కౌన్సిలర్ కుర్రా సుజాతకు ప్రజలు తెలియజేయగా వెంటనే ఆమె స్పందించి ఛైర్పర్సన్, శాసనసభ్యులు, మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. ఆ సందర్భంగా తెనాలి ఛైర్పర్సన్ ఖాలేదా నసీం కౌన్సిలర్తో పాటు ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 13,14 వార్డులలో దారులు అధ్వనంగా ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. 3 లక్షల వ్యయంతో ఒక కల్వట్టు శాంక్షన్ అయిందని త్వరలో పనులు చేపట్టనున్నట్టు తెలిపారు. సుజాత మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ సమస్యను తెలియజేయంగానే శాసన సభ్యులు స్పందించారని ఛైర్పర్సన్ వెంటనే వచ్చి పరిశీలించి పనులు ప్రారంభిస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు.

సజ్జలకు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూరు జిల్లా ఏపీ జీఈఎఫ్ కమిటి సారధ్యంలో రాష్ట్ర ఛైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి నాయకత్వంలో ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణరెడ్డికి శుక్రవారం జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ జీఈఎఫ్ ప్రధాన కార్యదర్శి అరవపాల్, గుంటూరు జిల్లా కన్వీనర్ అలవాల అరుణ్ భాస్కర్రెడ్డి, కో-కన్వీనర్ మురికిపూడి దేవపాల్, ఎంటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, గ్రామ సచివాలయ అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు, డాక్టర్ కిషోర్బాబు, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి 'ఈసీ గంగిరెడ్డి జ్ఞాపకాలు' పుస్తకం అందజేత

విశాలాంధ్ర-గుంటూరు : మంత్రి మేరుగ నాగార్జున జన్మదినంను పురస్కరించుకుని ఈసీ గంగిరెడ్డి జ్ఞాపకాలకు సంబంధించిన పుస్తకాన్ని వైఎస్సార్ ఇంటలెక్చువల్ ఫోరమ్, అవర్ స్టేట్ అవర్ లీడర్ సోషల్ మీడియా వ్యవస్థాపకులు జి.శాంతమూర్తి మంత్రి మేరుగ నాగార్జునకు అందజేశారు. ఈ సందర్భంగా ఫోరమ్ సభ్యులు మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

కలెక్టర్ను కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

విశాలాంధ్ర-గుంటూరు : జిల్లాలో జర్నలిస్టు పిల్లల ఫీజు రాయితీ, అక్రిడేషన్ మంజూరు అంశాలపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డిని ఏపీయూడబ్ల్యూజే జిల్లా నాయకులు శుక్రవారం కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్ఎన్ మీరా, ఉపాధ్యక్షులు షేక్ రాజా సాహెబ్, కమిటీ సభ్యులు శ్యామ్ నాయక్, పి.శ్రీనివాసరావు, కె.వెంకయ్య, శర్మ, పి.బ్రహ్మానందం, లూర్దు రాజు తదితరులు పాల్గొన్నారు.

గుత్తికొండకు పరామర్శల వెల్లువ

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంజనేయ కాలనీలో నివాసం ఉండే అఖిల భారత పద్మశాలి సంఘం జాతీయ కార్యదర్శి, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయ రావును శుక్రవారం పలువురు ప్రముఖులు పరామర్శించారు. తన నివాసంలో గుత్తికొండ ఇటీవల మేడ మెట్లు దిగుతూ ప్రమాదవశాత్తు గాయపడ్డారు. దీంతో పాదానికి పిండికట్టు వేయడంతో నాలుగు వారాలు విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న వివిధ రంగాలకు చెందిన పలువురు గుత్తికొండ నివాసానికి వెళ్లి ఆయన్ను పరామర్శిస్తున్నారు. సామాజికపరంగాను, రాజకీయంగాను విస్తృత పరిచయాలు ఉండడంతో ఆయా రంగాల ప్రముఖులు గుత్తికొండను పరామర్శించేందుకు విచ్చేస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పంచుమర్తి అనురాధ, మాజీ ఎంపీ, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నిమ్మల కిష్టప్ప, మంగళగిరి నియోజకవర్గ టీడీపీ వ్యవహారాల సమన్వయకర్త నందం అబద్ధయ్య, తమ్మిశెట్టి జానకీదేవి, వింజమూరి ఆషాబాల, ఆరుద్ర భూలక్ష్మి, ఊట్ల దుర్గామల్లేశ్వరి, ఉద్దంటి పద్మావతి, భట్టు చిదానందశాస్త్రి, వంగర పెద లక్ష్మయ్య, దామర్ల పద్మజ, వానపల్లి నాగరాజు, తిరువీధుల బాపనయ్య, కొతవరపు శ్రీనివాసరావు, జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, తిరుమలశెట్టి హనుమంతరావు, బందారు సీతారామయ్య, అలుగూరి శివ నాగరాజు, అవ్వారు నవీన్, గుత్తికొండ నాగేశ్వరరావు తదితరులు పరామర్శించారు.

తాడేపల్లిలో డ్రగ్స్ కలకలం

విశాలాంధ్ర-తాడేపల్లి: పట్టణంలో డ్రగ్స్ కలకలం రేపింది. ఇద్దరు వ్యక్తులను పోలీసులను అదుపులోకి తీసుకున్నారు. సమాచారం గోప్యంగా ఉంచారు. గోప్యత వెనుక ఆంతర్యంపై పలు విమర్శలు వినిపిస్తున్నాయి. 25 గ్రాముల డ్రగ్స్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వడ్డేశ్వరంలో డ్రగ్స్ కలిగి ఉన్న యువకుడిని అదుపులోకి తీసుకొని పోలీసులు విచారిస్తున్నారు. అన్ని రకాల గ్యాంగులకు అడ్డాగా తాడేపల్లి మారింది. తూతుమంత్రంగా మొక్కుబడి కేసులు అంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. భయం భయంతో ఎప్పుడు ఏ విధంగా డ్రగ్స్ మాఫియా దాడులకు దిగుతారో అంటూ స్థానికులు హడల్ ఎత్తిపోతున్నారు. నిఘా వైఫల్యం, కఠిన చర్యలు తీసుకోకుంటే సమస్యలు పెచ్చు మీరే అవకాశాలు లేకపోలేవని విమర్శలు వినిపిస్తున్నాయి.

పంట పొలాల్లో యూ-1 జోన్ రైతుల నిరసన

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి, కుంచనపల్లి, కొలనుకొండ రైతులు శుక్రవారం ఉదయం తాడేపల్లి అంజిరెడ్డి కాలనీ యూ-1 జోన్ పంట పొలాల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం అవసరాలకు తాడేపల్లి, కుంచనపల్లి, కొలనుకొండలోని సుమారు 180 ఎకరాల వరకూ పంట భూములను రిజర్వ్లో పెట్టిందని అన్నారు. కొంతకాలానికి రైతులు తమ భూములపై స్వేచ్ఛ కోల్పోవటంతో అమ్మకాలు డెవలప్ చేసుకునేందుకు అవకాశం లేకపోవడంతో ఆగ్రహించిన రైతులు ఆందోళన బాట పట్టారు. దాదాపు 2 సంవత్సరాల వరకూ తమ నిరసనలు తెలిపారు. ఎట్టకేలకు గత సంవత్సరం ప్రభుత్వం మెట్టుదిగి 1శాతం పర్సెంట్ సీఎల్యూ చార్జెస్ భూబదలాయింపు తొలగించేందుకు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణా రెడ్డి హామీతో ఆందోళన విరమించి రైతులు పండుగ చేసుకున్నారు. ఇటీవల మళ్ళీ సీఆర్డీఏ నుంచి 381 మంది రైతులకు రూ.10 కోట్లు చెల్లించాలని నోటీసులు రావటంతో రైతులలో ఆందోళన మొదలైంది. సీఎల్యూ చార్జెస్పై సోషల్ మీడియాలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ స్పందించారు. దీనితో ఓవర్గం రైతులు సపరేట్ అయ్యారు. నారా లోకేష్కు మద్దతు పలుకుతూ యూ-1 జోన్ సీఎల్యూ చార్జెస్ తొలగిస్తే మద్దతు పలుకుతామని పొలాల్లో నిరసన తెలిపారు. ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణా రెడ్డి మాట తప్పి రైతులను తప్పుదోవపట్టించారని విమర్శిస్తున్నారు. ఓ రకంగా ఆళ్ళ రామకృష్ణా రెడ్డికి చెక్ పెట్టేందుకు యూ-1 జోన్ తెరపైకి తెచ్చారని కొంతమంది విమర్శిస్తున్నారు. నిరసన తెలిపిన వారిలో రైతులు బుర్రముక్కు శ్రీనివాసరెడ్డి, బుర్రముక్కు శివారెడ్డి, మున్నంగి సంజీవరెడ్డి, మేకా మహేశ్వర్ రెడ్డి, బుర్రముక్కు శివ రాజేష్ కుమార్ రెడ్డి, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, బుర్రముక్కు పోతురాజు రెడ్డి, దొంతి రెడ్డి సుబ్బారెడ్డి, దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొలనుకొండ బుజ్జి తదితరులు ఉన్నారు.

GENERAL NOTICE

IN THE COURT OF THE HON'BLE I ADDL SENIOR CIVIL JUDGE::GUNTUR

I.P. No. 3 / 2023

BETWEEN:

Chinnam Naveen Babu, S/o.Chinnam Sai Babu, Resident of Flat no.159, Inner Ring Road, Bashyam Ladies Campus Backside, Gorantla, Guntur, Andhra Prades-522034. ...Petitioner

And

1)Yarragolla Hanumantha Rao,S/o.Not Known, R/o. D.No:8-11-116/A, Nehru Nagar 7th Line, Guntur, A.p-522001,2)Bhimavarapu Punna Reddy, S/o. Veerareddy, Resident of D.No.4-17-91/19.Velangani Nagar 1st Lane, Near Medical College, Amaravathi Road, Guntur. 3)M.Govinda Rao,S/o. Not Known, R/o.Flat No.502, 5th Floor, Chandra's lake view towers, Opp:Sequel Function Hall, Khammam, Telangana-507002, 4)Dharapuneni Chennakesava Rao, S/o. Chandraiah, Resident of D.No.32-85, 7-19-155/2, Vasantharaiapuram Main Road, Opp Omkar Temple, Guntur, A.P-522002, 5)Arimanda Mohan reddy,S/o Venkateswara Reddy, R/o.Bharathi Homes, SVN Colony 4th line, Guntur, A.p., 6)Killari Kalyan, S/o. Not Known, Flat No.101, Killari Towers, Koritipadu, Guntur, 7) The Official Receiver, District court Compound, Guntur. ......Respondents

పైనెంబరు ఐ.పి.లోని పిటీషనర్ తనను ఇన్సాల్వెంట్గా డిక్లేర్ చేయమనికోరుతూ ఈనెంబరు ఐ.పి.ని దాఖలుచేయగా సదరు పిటీషన్పై ఎవరికైనా అభ్యంతరములు వుంటే తెలుపుకొనవలసినదిగా శ్రీకోర్టువారు జనరల్నోటీసు నిమిత్తం **ది.03-07-2023**కి వాయిదావేసినారు.కావున ఆ రోజు ఉ॥గం॥**10.30** ని॥లకు పైకోర్టువారి ఎదుట ఆక్షేపణలు వున్నవారు స్వయంగా గాని, ప్లీడరుగారి ద్వారాగాని హాజరై తమకుగల ఆక్షేపణలను తెలుపు కొనవలెను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది : 03-07-2023.

TURAGA M K PRANEETHA, Advocate for Petitioner, 11th Lane, Syamala Nagar, Guntur. Cell:8374028376

విశాలాంధ్ర గుంటూరు జిల్లా

సాంకేతిక విద్య అందించడమే లక్ష్యం

విశాలాంధ్ర-తాడేపల్లి : ఆంధ్ర ప్రదేశ్లోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే బాలికలకు సాంకే తిక విద్యను అందించడమే కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల లక్ష్యమని ప్రిన్సిపాల్ కె.పద్మజ్జా వాణి పేర్కొన్నారు. శుక్రవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్లో మాట్లాడుతూ కోస్తా జిల్లాలో మొట్టమొదటగా స్థాపించిన ఉమెన్స్ కళాశాల కేఈఎస్ పాలిటెక్నిక్ కళాశాల అని, గతంలో విజయవాడ పీడబ్ల్యూడీ గ్రౌండ్ మైదానంలో ఉన్న కళాశాలను వడ్డేశ్వరంలోకి మార్చామని, ఎంటీఎంసీ పరిధిలోని తాడేపల్లి వడ్డేశ్వరం విద్యార్థులకు ఈ కళాశాల ఎంతగానో ఉప యోగపడుతుందని అన్నారు. ఇప్పుడు కో-ఎడ్యుకేషన్ నిర్వహించేందుకు స్టేట్ టెక్నికల్ బోర్డు నుంచి అనుమతులు వచ్చాయని తెలిపారు. ఈ ఏడాది నుంచి కో ఎడ్యుకేషన్ తరగతులు ప్రారంభిస్తున్నామని ప్రిన్సిపాల్ పద్మజా వాణి తెలి పారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.శ్రీనివాసరావు, ఆఫీస్ సూపరిం టెండెంట్ కె.రాజ్యలక్ష్మి, అకౌంటెంట్ పి.చంద్రశేఖరరావు పాల్గొన్నారు.

త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

విశాలాంధ్ర-ఫిరంగి పురం: జగనన్న ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలని హౌసింగ్ డి.ఇ. బి.సీతారామయ్య లబ్ధిదా రులను కోరారు. గృహాలు పరిశీలనలో భాగంగా శుక్రవారం మండల కేంద్రమైన ఫిరంగిపురంలో లే-అవుట్-2లో సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. సకాలంలో హౌసింగ్ మెటీరియల్ అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఇళ్ళు నిర్మించుకొనేందుకు నీటి సమస్య తీవ్రంగా ఉందని సంబంధిత అధికారులకు తెలియజేశామని వారు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ కాలం గడిపేస్తున్నారని డిఇ ఎదుట వాపో యారు. డబ్బులిచ్చి వాటర్ ట్యాంకలతో నీళ్ళ తెచ్చుకుంటున్నామని పట్టించు కొనే నాథుడే లేదని ఇళ్ళు త్వరగా పూర్తి చేసుకోవాలని ఆర్డర్లు వేసే వారు ఎక్కువగా ఉన్నారని సమస్యలను పట్టించుకొనే వారు లేరని వాపోయారు. సంబంధిత అధికారులతో చర్చించి నీళ్ళ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానని డిఈ చెప్పారు. ఫిరంగిపురం హౌసింగ్ ఎ.ఇ. జి.శ్రీనివాసరావు, వర్క్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

క్రీడాకారులకు క్రికెట్ కిట్లు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణానికి చెందిన సంజీవ్ నగర్ ప్లే బాయ్ టీం... నూరాని మస్జిద్ సీసీ టీం లకు గురువారం సాయంత్రం టీడీపీ తాడేపల్లి పట్టణ పార్టీ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు నారా లోకేష్ స్ఫూర్తితో క్రికెట్ కిట్లను క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా సంజీవనగర్ ప్లే బాయ్ టీం సభ్యులు వల్లభనేని వెంకటరావుకు, నారా లోకేష్కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య, బూదాల రవి కుమార్, ఉయ్యాల కోటేశ్వరరావు, పీటర్ పాల్, కంభం సాయిచంద్, మోహన్, షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

'జగనన్న విద్యా కిట్లు' పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : పేద, బడుగు వర్గాల తల్లిదండ్రుల పిల్లలు విద్యా రంగంలో రాణిం చాలనే ఉద్దేశ్యంతో ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని 15వ డివిజన్ కార్పొరేటర్ రామనబోయిన అజయ్ యాదవ్ అన్నారు. శుక్రవారం తూర్పు నియోజకవర్గంలోని 15వ డివిజన్ ఐపీడీ కాలనీ మెయిన్ రోడ్డులో ఉన్న ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తఫా ఆదేశాల మేరకు 'జగనన్న విద్యా కిట్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం పేదల పిల్లల విద్యను పట్టించుకున్న పాపానపోలేదన్నారు. అయితే నేటి వైసీపీ ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల భవిష్యత్కు బాటలువేస్తుందన్నారు. పిల్లల చదువుతోనే తల్లిదండ్రుల రాతలు మారతాయన్న భావనతోనే పిల్లల విద్యకు సీఎం వైఎస్ జగన్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. బ్యాగుల పంపిణీలో 15వ డివిజన్ వైసీపీ నాయకులు రాంబాబు, సుభాని, నరసింహారావు, షరీఫుద్దీన్, చెంచయ్య తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింట్లు అయిన **SMFG India Home Finance Co. Ltd. Formerly Fullerton India Home Finance Co. Ltd.** గుంటూరు వారి సూచనల మేరకు యావన్మందికి తెలియజేయునదేమనగా, నాక్లయింటు వద్దకు పల్నాడు జిల్లా సత్తెనపల్లి టౌను శ్రీరామ్ నగర్ డోర్.నెం.10-8-26/3/4 కాపురస్తులు చవల నారాయణగారి కుమారులు 1)ప్రశాంత్, 2) శ్రీకాంత్ గార్లు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కారంపూడి గ్రామం & (మం) కాపురస్తులు గంటా సైదమ్మగారి వద్ద నుండి విక్రయ ఖరారు అగ్రిమెంట్ను వ్రాయించుకొని సదరు ఆస్తిపై నాక్లయింటును ఋణంకొరకు సంప్రదించియున్నారు. సదరు ఆస్తి 1) గంటా వెంకటేశ్వమ్మ, 2)గంటా చిన సంజీవరావు@చిన సంజీవయ్య, 3) గంటా వెంకటేశ్వరరావు గార్లు కలిసి ది.03-06-2004న పార్టీషన్ దస్తావేజు నెం.1581/2004 యస్.ఆర్.ఓ. సత్తెనపల్లిలో రిజిష్టరు చేసుకొని యున్నారని సదరు దస్తావేజులో నవ పేజిలో తప్పు దొర్లి నందున ఒక సవరణ దస్తావేజు వ్రాయించుకొని ది. 26-05-2023న దస్తావేజు నెం.4240/2023గా యస్.ఆర్.ఓ. సత్తెనపల్లిగా రిజిష్టరు చేసుకొని యున్నారు. అట్టి పార్టీషన్ రీత్యా బి-షెడ్యూలు దాఖలా ఆస్తి గంటా చిన సంజీవరావు@చిన సంజీవయ్యకు సంక్రమించినదని అట్టి ఆస్తిని ది.26-05-2023న గంటా సైదమ్మగారికి దఖలు దస్తావేజు నెం.4242/2023గా సత్తెనపల్లి యస్.ఆర్.ఓలో రిజిష్టరు చేసిన దరిమిలా సంక్రమించిన ఆస్తిని సదరు సైదమ్మగారు స్వాధీన పరచుకొని సర్వ హక్కులతో అనుభవించుచున్నారు. సదరు ఆస్తికి చెందిన ఒరిజినల్ లింకు దస్తావేజులైన 492/1991 మరియు 1581/20004 గల దస్తావేజులు పోయినవని అట్టి ఆస్తిని సదరు ప్రశాంత్ మరియు శ్రీకాంత్ గార్లు సైదమ్మగారితో విక్రయ ఖరారు అగ్రిమెంటు కుదుర్చుకొని నాక్లయింటును ఋణముకొరకు సంప్రదించియున్నందున సదరు షెడ్యూలు ఆస్తిపైగానీ, మంజూరు చేయు ఋణముపైగానీ ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు, క్లయిములు, సెక్యూరిటీలు, హక్కులు, వగైరాలు ఉన్నచో 7రోజుల లోపు వ్రాత పూర్వకంగా ఈక్రింది అడ్రస్కు తెలియజేయవలెనని గడువులోపల ఎటువంటి క్లయిములు తెలియజేయనిచో నిష్పేచిఆస్తిగా భావించి లోను మంజూరు చేయబడును & గడువు అనంతరమువచ్చు ఆక్షేపణలు, వగైరాలు నా క్లయింటు హక్కులను బైండుచేయబడవు.

షెడ్యూలు:పల్నాడు డి॥, నరసరావుపేట రి.డి॥, సత్తెనపల్లి సబ్.డి॥, యిలాకా సత్తెనపల్లి మున్సిపల్ ఏరియాలోని వడ్డవల్లి గ్రామ డి.నెం. 24రు,య. 9-54ట్లు మింజుమలె 9వవార్డు,శ్రీరామ్ నగర్లోని 3వలైనులోని డో.నెం.1010-26రుకు దక్షిణంవైపున, డో.నెం.10-10-27/1రు,అసెస్మెంట్ నెం.1027010732రు గల ఆర్.సి.సి.శ్లాబు డాబా యిందికి **హద్దులు:తూర్పు:**మురిగి రాములమ్మ ఇంటి స్థలం హద్దు, అ.12-10 1/2లు, **దక్షిణం:** మున్సిపల్ బజారుహద్దు.అ.55లు, **పడమర:**మున్సిపల్ బజారు హద్దు. అ.12-10 1/2లు,**ఉత్తరం:**బంటిపులి దుర్గ ఆస్తి హద్దు. అ.55లు.ఈ హద్దుల మధ్యస్థమైన చ.గ.78.7లు స్థలము, అందలి ఆర్.సి.సి.డాబా యిల్లు వగైరాలతో సహా.

శ్రవణ్ త్రిపురమల్లు, B.A., LL.M.
Advocate, D.No.22-11-69, Tripuramallu Complex, Thunuguntlavari Street, Lalapet, Guntur. Cell: 9032457497

బహిరంగ ప్రకటన

గుంటూరు జిల్లా, తాడేపల్లి టౌన్, ఉండవల్లి గ్రామం, డోరు నెం.2-317రు కాపురస్తులు **శిగిరిశెట్టి సుబ్బారావు** గారి కుమారుడు **శిగిరిశెట్టి సురేష్** గారి ద్వారా సంజాయిషీ పొందిన పిమ్మట యావన్మందికి తెలియజేయునది ఏమనగా

నా క్లైయింటు అయిన **శిగిరిశెట్టి సురేష్** గారు ఈ క్రింది ఉదహరించిన షెడ్యూలు దాఖలాస్థిని **ది. 25-06-2018**న వీలునామా **BK.III** నెం. **120/2018**గా మంగళగిరి సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో రిజిస్టరు కాబడిన వీలునామా ద్వారా నా క్లైయింటునకు ఈ క్రింది ఉదహరించి షెడ్యూలు దాఖలాస్థి సంక్రమించి యున్నది. దరిమిలా నా క్లైయింటు సదరు షెడ్యూలు దాఖలాస్థికి పట్టాదారు పాసుపుస్తకాలు మరియు యాజమాన్యపు పాసుపుస్తకం కొరకు తాడేపల్లి మండల రెవిన్యూ ఆఫీసులో దఖలు చేసియున్నారు. ఈ షెడ్యూలు దఖలు ఆస్థిపై పాసు పుస్తకం జారీ చేయు నిమిత్తంలో ఎవరికైనా ఏ విధమైన అభ్యంతరాలు ఉన్నచో, నేటి నుండి 7 రోజులలోపు తెలియపరచ గలరు. లేనియెడల సదరు ఆస్థికి ఎటువంటి అభ్యంతరములు ఎవరికి లేవని తీర్మానించబడును.

1వ అయిటం షెడ్యూలు: గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామ డినెం. 191-సి1 రు య0.89సెంట్లకు హద్దులు **తూర్పు** - పంట కాలువ హద్దు **దక్షిణం** - గాదె సాంబయ్య గారి భూమి హద్దు **పడమర** - పులుగుజ్జు క్రాంతి భూషణం, గౌతమ్ కుమార్ గార్ల భూమి హద్దు **ఉత్తరం** - జొన్నల సాంబిరెడ్డి గారి భూమి హద్దు ఈ హద్దుల మధ్య య0. 89 సెంట్లు లేక హె. 0.356ర్లు

2వ అయిటం - గుంటూరు జిల్లా, తాడేపల్లి మండ లం, ఉండవల్లి గ్రామ పంచాయితీ నెం.239రు య1.2175 సెంట్లకు హద్దులు **తూర్పు** - గుర్రాల సుబ్బారావు గారి భూమి హద్దు **దక్షిణం**- బొమ్మారెడ్డి సాంబిరెడ్డి గారి భూమి హద్దు **పడమర**- రోడ్ హద్దు **ఉత్తరం** - ముత్యాల వెంకట రమణ గారి భూమి హద్దు ఈ హద్దుల మధ్య య1.2175 సెంట్లు లేక హె. 0.487ర్లు

బుల్లా రమేష్ బాబు, బి.ఎ., ఎల్.ఎల్.బి
అడ్వకేట్ & నోటరీ
గవర్నమెంట్ ఆఫ్ ఎ.పి.,
డోరు నెం.5-517., రాజీవ్ సెంటర్,
మంగళగిరి, గుంటూరు జిల్లా
సెల్ : 8688948284, 9394076578

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

దిశ యాప్‌పై అవగాహన ఉండాలి

విశాలాంధ్ర-శావల్యాపురం : దిశ యాప్‌పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని సీఐ ఉప్పుటూరి సుధాకర్ తెలిపారు. మండల కేంద్ర మైన శావల్యాపురం ప్రధాన కూడలిలో శుక్రవారం దిశ యాప్ గురించి ప్రజలకు, వాహన చోదకులకు సీఐ, ఎస్సై సంయుక్తంగా అవగాహన కల్పించి, వారి సెల్‌ఫోన్‌లో దిశా యాప్‌ని డౌన్‌లోడ్ చేయించారు. అనంతరం సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. మహిళలకు ఆపద సమయంలో పోలీసు వారి తక్షణ సహాయం కోసం దిశ యాప్‌లో ఎస్‌ఓఎస్ బటన్ ప్రెస్ చేసిన వెంటనే పోలీసు కంట్రోల్ రూమ్‌కి సమాచారం వెళుతుందన్నారు. ఫోన్ గట్టిగా అటూ ఇటూ ఊపిన పోలీసులకు సందేశం చేరిపోతుందన్నారు. తద్వారా పోలీసులు వెంటనే సహాయం అందిస్తారని తెలిపారు. ఎస్సై గళ్ళా రవికృష్ణ, కానిస్టేబుల్స్, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

ఇంకుడు గుంతలతో ఎంతో మేలు

విశాలాంధ్ర-వెల్దుర్తి : మండల పరిధిలోని కొత్త పుల్లారెడ్డిగూడెం గ్రామంలో వాటర్ ఎయిడ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్మించిన మంచినీటి ట్యాంకును ఎంపీపీ చింతా శివరామయ్య శుక్రవారం ప్రారంభించారు. అలాగే ఎంపీడీవో ప్రసాదరావు వాటర్ స్టాండ్లను ప్రారంభించి మాట్లాడుతూ నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలను నిర్మించడం చాలా మంచి పని అని అన్నారు. నీరు భూమిలోకి ఇంకి బోరుబావిలోని నీటి మట్టాలు పెరగడానికి దోహదపడతాయని అన్నారు. ఇకముందు నీటి నిర్వహణ బాధ్యతను కమిటీ చూసుకుంటుందని, దీనికి సంబంధించిన పూర్తి బాధ్యతను కమిటీకి అప్పజెప్పడం జరిగిందని సీఎస్ గురు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ బాలు నాయక్, సర్పంచ్ బూడిద వెంకటేశ్వర్లు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాలు నాయక్, సీఎఫ్‌లు, పలువురు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం, యోగాతో శారీరక ఆరోగ్యం

విశాలాంధ్ర-శావల్యాపురం: ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవడం, యోగాతో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని వైద్యాధికారి డాక్టర్ వేమూరి వెంకట బాస్కర్ అన్నారు. మండలంలోని స్థానిక ఎస్సీ కాలనీలో పౌష్టికాహారం తీసుకోవడం, యోగాపై స్థానికులకు అవగాహన కల్పిచారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పోషకాలు అదికంగా ఉన్న ఆహారం తీసుకోవడం వలన ఎన్నో అనారోగ్య సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. యోగా శారీరక దృఢత్వానికి, మానసిక ఉల్లాసానికి ఉపయోగకరంగా ఉంటాయని, ప్రతినిత్యం సాధన చేయడంతో ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకోవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్లు ఏడుకొండలు, ఉమాదేవి, ఎఎన్ఎం ఇంకొల్లు నాగలక్ష్మి, ఆశాలు లత, లీలమ్మ, ఫరీదాబీ, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

నేడు వేల్పూరులో రచ్చబండ

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని వేల్పూరు గ్రామంలో శనివారం ఉదయం 10 గంటలకు రచ్చబండ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిపి ముండ్లమూరి సుహాసిని అనిల్ కుమార్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో రచ్చబండ కార్యక్రమంపై సమీక్షా సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడివో పేరుమీన శీతారామయ్య మాట్లాడుతూ వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వద్ద నిర్వహిచనున్న రచ్చబండ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ముఖ్యఅతిథిగా పాల్గననున్నారని, కావున గ్రామ ప్రజలు హాజరై సమస్యలు ఏమైనా ఉంటే సభ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఆలాగే అధికారులందరూ సమగ్ర సమాచారంతో హజరు కావాలని తెలిపారు. ఈసమావేశంలో సర్పంచ్ రంతు శ్రీనివాసరావు, ఎఈ గాంధిబాబు, ఎపిఓ పద్మజ, హౌసింగ్ ఎఈ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి వేమూరి వెంకట బాస్కర్, ఇంచార్జ్ ఎపిఎం ఖాజా, ఈఓపిఆర్డి సుగుణ, సర్వే డిటి నాసరయ్య, ఎఈఓ పూరేటి ఆశోక, పంచాయతీ కార్యదర్శులు కోమటినేని అశోక్ చౌదరి, ఆళ్ళ యుగందర్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-శావల్యాపురం: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలను చర్మ, డప్పు కళాకారులందరూ సద్వినియోగం చేసుకోవాలని చర్మకార సేవాసఘ నియోజకవర్గ అధ్యక్షులు మల్లాపరుపు రవికుమార్ అన్నారు. మండలంలోని కనమర్లపూడి గ్రామంలోని ఎస్సీ కాలనిలో డప్పు కళాకారులు, చర్మకారులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 40 సంవత్సరాల నిండిన మాదిగ చర్మకారులు, 50 సంవత్సరాల నిండిన మాదిగ డప్పు కళాకారులు పెన్షన్ కు అప్లై చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో శావల్యాపురం మండల చర్మకార సేవా సంఘం అధ్యక్షులు జుంజు యోహాను, సాతులూరి ఆంద్రి గోకనకొండ, మునీశ్వరరావు, ముట్లూరి చిన్న యేసు, పత్రా పెద్ద మునయ్య, ముట్లూరి వీర రాఘవులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాకానుక కిట్ల పంపిణీ

విశాలాంధ్ర - నకరికల్లు : ఎంపీపీ మెయిన్ ప్రాథమిక పాఠశాలలో జగనన్న విద్యాకానుక కిట్లను మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి నాణ్యమైన ఉచిత విద్యను అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రతి విద్యార్థికి పుస్తకాలు, యూనిఫాం, షూ, బెల్ట్, సాక్సులు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులను పాఠశాలలకు పంపాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సభ్యులు ఆవుల పిచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, వైస్ ఎంపిపి దూదేకుల హుస్సేన్‌బి బాషా, మారెళ్ల శ్రీనివాసరావు, పిఎంసి ఛైర్మన్ గజ్జల బ్రహ్మారెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎం.స్వామి తదితరులు పాల్గొన్నారు.

రాయితీపై ఆర్టీసీ బస్సు పాసులు

విశాలాంధ్ర-వినుకొండ: నియోజకవర్గంలోని విద్యార్థిని, విద్యార్థులకు రాయితీపై ఆర్టీసీ బస్సు పాసులను స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్‌లోని కౌంటర్ నందు అందజేస్తున్నట్లు వినుకొండ ఆర్టిసి డిపో మేనేజర్ ఎం.కోటేశ్వరరావు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సు పాసులకు సంబంధించిన వివరాలను స్థానిక డిపోలోని కౌంటర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని డిఎం తెలిపారు. 9959225431, 7382 895527 నంబర్లను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడం తగదు: కొమ్మినేని

విశాలాంధ్ర-నరసరావుపేట : జర్నలిస్టు సంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులతో కలిసి సమావేశాలు ఏర్పాటు చేసి బురదజల్లే కార్యక్రమం చేపడుతున్నారని అన్నారు. నరసరావుపేటలో శుక్రవారం సీనియర్ జర్నలిస్టులకు జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న కొమ్మినేని జర్నలిస్టు సంఘాల నాయకులు ప్రభుత్వంపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు. తనకు రాజకీయ పార్టీలతో, జర్నలిస్ట్ యూనియన్లతో సంబంధం లేదని మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తున్నామని అన్నారు. జర్నలిస్టు సంఘాలకు రాజకీయ ఎజెండాలు ఉంటే ఆ పార్టీతో అనుబంధంగా ఉంటున్నామని ప్రకటించాలని కొమ్మినేని సూచించారు. తాను ఇప్పటికే రాష్ట్రంలో కొన్ని జిల్లాల్లో పర్యటించి జర్నలిస్టుల సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రయత్నిస్తున్నానన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఒకే సంఘటనలను కొన్ని పత్రికలు ఆంధ్రప్రదేశ్‌లో ఒక రకంగా, తెలంగాణలో మరో రకంగా ప్రచురించటం దారుణం అన్నారు. పత్రికలు, ఛానళ్ల నిబద్ధతతో వార్తలను ప్రసారం చేయాలని సూచించారు. సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విషపూరితమైన వార్తలు రాయటం కొన్ని పత్రికలకే చెల్లుతుందన్నారు. విశాఖ జిల్లాలో గతంలో ఇరువురు ఎమ్మెల్యేలను నక్సల్స్ హతమార్చారు. అప్పటి మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు విమర్శలు చేసే సమయంలో వైజాగ్ చాలా బాగుందని రాశారు. ప్రస్తుతం ఒక ఎంపీ కుటుంబం కిడ్నాప్‌కు గురైన సంఘటనపై వైజాగ్‌లో శాంతిభద్రతలు అల్లకల్లోలంగా ఉన్నాయని విషపూరిత వార్తలు బ్యానర్ ఐటమ్స్‌గా ప్రచురించడాన్ని ప్రశ్నించారు. హైదరాబాదులో డ్రగ్స్‌పై సినీ తారలు పట్టుకుంటే వారిపై స్పందన ఉండదు, విశాఖ సంఘటనకు సంబంధించి పోలీసులను అభినందించాల్సిందిపోయి, విమర్శలు చేస్తున్నారని డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. ఏపీ మీద పగబట్టిన విధంగా వార్తలు రాయడం దారుణం అన్నారు. సీఎంను సైతం ఉగ్రవాదిగా వార్తలు రాయటం హేయమైన చర్య అన్నారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ పత్రికలను వాటి యాజమాన్యాలను దూషించే ముందు తమను తాము ప్రశ్నించుకుంటామన్నారు. నాలాంటి నిజాయితీ కలిగిన నాయకులపై కూడా కొన్ని మీడియాలు విమర్శలు గుప్పిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేపట్టిన భూ సర్వే కార్యక్రమం అద్భుతమైనదన్నారు. ఈ విషయంపై పత్రికల్లో వార్తలు రావటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను చూపించలేని పరిస్థితి పత్రికల్లో, మీడియాలో నెలకొందని అన్నారు. ఇండస్ట్రీలిస్టులు వేరు, రాజకీయాలు వేరని సీఎం జగన్ తనకు స్పష్టంగా చెప్పారని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడంలో పాత్రికేయులు పాత్రధారులు, సూత్రధారులు కావాలన్నారు. ఈ సమావేశంలో చైర్మన్ మిట్టపల్లి రమేష్ పాల్గొన్నారు.

ఎంపీకే భద్రత లేదు.. సామాన్యుల పరిస్థితేంటి: జీవీ

విశాలాంధ్ర-వినుకొండ: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనంతా రౌడీల పాలనగా మారిపోయిందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు వినుకొండ మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు విమర్శించారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విశాఖపట్నంలో అధికార పార్టీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ రాజు కుటుంబ సభ్యులను దుండగులు కిడ్నాప్ చేయటం, రాష్ట్రంలో ఎలాంటి పాలన జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని, ఒక ఎంపీకే భద్రత లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవాలన్నారు. చంద్రబాబు పాలనలో రాష్ట్రమంతా ప్రశాంతంగా ఉంటే, నేడు వైసిపి పాలనలో లిక్కర్ మాఫియా, ఇసుక దందాలు, గంజాయి గ్యాంగులు రాష్ట్రాన్ని పాలిస్తున్నాయని జీవి ధ్వజమెత్తారు. పోలీసు వ్యవస్థను అంత నిర్వీర్యం చేస్తూ అధికార పార్టీ చెప్పు చేతల్లో పెట్టుకుని ప్రజలకు ప్రతిపక్షానికి భద్రత లేకుండా చేస్తున్నారని ఆయన అన్నారు. విశాఖపట్నం ఒకప్పుడు ఫైనాన్స్ క్యాపిటల్‌గా ఉంటూ ఎంతో ప్రశాంత వాతావరణంలో ప్రజలు జీవించారని. నేడు విశాఖ. కిడ్నాపులకు భూ ఆక్రమణలు. క్రైమ్‌కు నిలయంగా మారి అక్కడ ప్రజలు బిక్కు బిక్కుమంటూ జీవిస్తున్నారని ఆంధ్ర ప్రదేశ్‌ను బీహార్ లాగా మారుస్తున్నారని. జీవి అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు సాగ నంపినప్పుడే. ప్రజలకు రక్షణ ఉంటుందని అన్నారు. వివేకానంద రెడ్డి హత్య కేసులో ముద్దాయిగా ఉన్న తన సోదరుడు అవినాష్ రెడ్డిని జగన్ రెడ్డి వెనకేసుకొస్తున్నాడని అన్నారు. కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తీసుకురావడంలో ఘోర విఫలం చెందారని అన్నారు. ఇక పల్నాడు జిల్లాలో వైసీపీ నేతలు అధికారులు కుమ్మక్కై టిడిపి ఓట్లను తొలగించి, దొంగ ఓట్లను చేర్పించారన్నారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న భూ దందాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందన్నారు. గతంలో పాల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న ఓ కార్మికుడు అధికారులకు సమాచారం ఇచ్చారన్న కక్షతో బొల్లా ఆ కార్మికుడ్ని బాయిలర్‌లో వేసి చంపించింది నిజం కాదా అని జీవి ప్రశ్నించారు. టిడిపి నాయ కులు పెమ్మసాని నాగేశ్వరరావు, గోరంట్ల హనుమంత రావు, వీరాంజనేయ రెడ్డి, ముంద్రు సుబ్బారావు, గడిపూడి విశ్వనాథం, పి. దాసయ్య, ఎం. మురళి యాదవ్, పాల్గొన్నారు.

పశుబీమా ప్రయోజనాలు పొందాలి

విశాలాంధ్ర-వినుకొండ రూరల్ : పశుభీమా పట్ల పశుపోషకులు, రైతులు అవగాహన ఎంతో అవసరమని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.కాంతారావు తెలిపారు. వినుకొండ పశువైద్యశాల ఆవరణలో వై.ఎస్.ఆర్.పశు భీమా పథకంపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పశుపోషకుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. వైఎస్ఆర్ పశుభీమా పథకం ద్వారా రాష్ట్రంలోని పాడి ఆవులు, పాడి గేదెలు, ఎద్దులు, ఆరు నెలలు నిండిన గొర్రెలు, మేకలు, పందులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ఇన్సూరెన్స్ చేయించిన పశువులు ప్రమాదవశాత్తూ మరణిస్తే భీమా మొత్తాన్ని అందజేస్తుందని తెలిపారు. తెల్లకార్డు కలిగిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 80 శాతం ప్రీమియం మొత్తాన్ని చెల్లిస్తుండగా పాడిరైతు వాటాగా 20 శాతం ప్రీమియం చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఒక కుటుంబానికి ఐదు గేదెలు, 50 గొర్రెలు, మేకలు, పందులకు ఇన్సూరెన్స్ చేయించుకొనే వెసులుబాటు ఉంటుందని తెలిపారు. పశువైద్యాధికారులు, గోపాలమిత్రలు, విద్యావంతులు అందరూ పాడిరైతు, పశుపోషకులకు పశుభీమా పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ ఉప సంచాలకులు డాక్టర్ సిహెచ్.నరసింహులు, సహాయ సంచాలకులు డాక్టర్ సరోజా దేవితోపాటు డాక్టర్ పి.శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

విశాలాంధ్ర-వినుకొండ: కట్ట కింద బజార్ నందు బొల్లావెంకటకోటయ్య సత్యవతి ఫౌండేషన్ ఆఫీస్ వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వినుకొండ వాసవిక్లబ్ ప్రెసిడెంట్ చిలంకూరి కోటేశ్వరరావు ప్రసంగిస్తూ మామిత్రులు బొల్లా శ్రీనివాసరావు, బొల్లారమేష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ప్రతి శుక్రవారం అన్నదానం జరుగుతుందని అన్నారు. పేదలకు అన్నదానం చేయటం చాలా గొప్పవిషయమని, మావంతు సహాయసహకారాలు కూడా అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెట్టి తిరుపతిరావు, శ్రీకాంత్, శివయాదవ్, నరేంద్ర,లింగా శ్రీను, మోహన్ రెడ్డి, నాగరాజు, బ్రమ్మమ్ తదితరులు పాల్గొన్నారు.

అమర్‌నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : బాపట్ల జిల్లా చెరుకుపల్లి మండలం ఉప్పలవారిపాలెం గ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థి అమర్‌నాథ్ కుటుంబానికి న్యాయం చేయాలని టీడీపీ బీసీ విభాగం, పలు ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గుంటూరు గవర్నమెంట్ హాస్పిటల్ నుంచి ఉప్పాల అమరనాద్ గౌడ్ మృతదేహాన్ని తరలిస్తున్న నేపథ్యంలో మార్చురీ ఎదుట రోడ్డుపై టీడీపీ, బీసీ విభాగం నేతలు, బీసీ సంఘాల నేతలు శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. అమర్‌నాథ్ కుటుంబానికి ఏ హామీ ఇవ్వకుండా హడావిడిగా మృతదేహాన్ని తరలించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ ఎంత దారుణాలు చేసినా మాకు ఏమీ కాదు... మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు అన్న అహంకారంతో వైసీపీ నాయకులు అకృత్యాలు చేస్తున్నారని ఆరోపించారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బడుగు, బలహీన వర్గాలపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛగా బతికే హక్కులను కూడా కాలరాస్తూ వైసీపీ శ్రేణులు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. అసలు రాష్ట్రంలో 'శాంతి భద్రతలు ఏమయ్యాయో.. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ఎక్కడుందో' అన్న సందేహం కలిగేలా అధికార పార్టీ నాయకులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. తాము చేసిందే న్యాయం..తాము నమ్మిందే చట్టం అన్నట్లు వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్నారని, ప్రశ్నిస్తే దాడులు... దౌర్జన్యాలు...హత్యలు... చేస్తారా? అని ప్రశ్నించారు. అడబిడ్డతో అసభ్యంగా ప్రవర్తించిన వారిని అడ్డుకున్నందుకు ఆమె సోదరుడు అమర్‌నాథ్‌ను వైసీపీకి చెందినవారు కాపు కాసి అతి భయంకరంగా హింసించి, కర్రలతో, రాడ్లతో కొట్టి పెట్రోల్ పోసి తగలపెట్టడం ఎంత దుర్మార్గమని ధ్వజమెత్తారు. ఈ చర్యలకు బాధ్యులైన వారిని వెంటనే ఎంకౌంటర్ చేయాలన్నారు. బీసీలకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం కనీసం బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని టీడీపీ జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర-రాజుపాలెం: చౌట పాపాయపాలెం ఆర్అండ్ఆర్ సెంటర్ న్యూ బోధనం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాల పంపిణీ, కొత్త బోధనం గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు ప్రభుత్వం అందించిన స్కూల్ బ్యాగులు పుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ పాశం మహాలక్ష్మమ్మ మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ప్రతి విద్యార్థిని విద్యార్థులు కూడా ఈ పుస్తకాలను తీసుకొని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యా కమిటీ చైర్మన్ కుంభ వెంకటయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఎటువంటి సమస్య ఉన్నా తెలియజేయాలని, తక్షణమే పరిష్కారం చేస్తానని ఉపాధ్యాయ ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాశం నరసింహారెడ్డి, వట్టే శివారెడ్డి, గొల్ల పెద్ద లక్ష్మారెడ్డి, రాఘవరెడ్డి, మేడ లీలావతి, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు జిల్లా ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్నం "జగనన్న ఆణిముత్యాలు" కార్యక్రమంలో భాగంగా పదో తరగతి పరీక్షల్లో అత్యున్నత మార్కులు సాధించిన విద్యార్థులను పాఠశాల స్థాయిలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల పిసి చైర్మన్ గుత్తికొండ శ్రీనివాస రెడ్డి పాల్గొన్ని మాట్లాడుతూ మొదటి ర్యాంక్ సాధించిన అన్నపురెడ్డి ప్రవీణ్ కుమార్ రెడ్డికి రూ.3000, గోల్డ్ మెడల్, ప్రశంసా పత్రమును, రెండో ర్యాంకు సాధించిన కల్లి ఆకాంక్షకు రూ.2000, సిల్వర్ మెడల్, ప్రశంసా పత్రమును, మూడో ర్యాంకు సాధించిన షేక్ అమీర్ బాషాకు రూ.1000, బ్రాంజ్ మెడల్, ప్రశంసా పత్రం అందించి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్నపురెడ్డి శ్రీనివాస రెడ్డి, ఎ.శాంత భూలక్ష్మీ, పీసి చైర్మన్ జి.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయులు, సిఆర్.పి శివ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ గోపి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

దిశా యాప్ డౌన్‌లోడ్‌పై స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-పెదకూరపాడు : పల్నాడు జిల్లా ఎస్పీ రవి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా అంతటా దిశా యాప్ డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పెదకూరపాడు వెంకట్రావు శుక్రవారం అమరావతి కాలచక్రం రోడ్డు రాష్ట్ర ప్రభుత్వ స్ఫూర్తితో రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు వారి దిశా నిర్దేశాల ప్రకారం దిశా యాప్ డౌన్‌లోడ్ రిజిస్ట్రేషన్ స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం చేపట్టారు. అధికారులు, సిబ్బంది, మహిళా పోలీసులతో కలిసి దిశా యాప్ రిజిస్ట్రేషన్ ప్రత్యేక డ్రైవ్ చేపట్టి, వారి స్టేషను పరిధిలోని గల గ్రామాలు, ముఖ్య కూడళ్లు, విద్యా సంస్థలు, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలు, బస్టాండులు, రైల్వే స్టేషన్లు సందర్శించి ప్రజల చేత దిశా యాప్ డౌన్‌లోడ్ చేయించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మహిళలపై విద్యార్థినిలపై లైంగిక వేదింపులు, అఘాయిత్యాలు, జరగకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దిశా యాప్ తీసుకోచ్చిందని, ఈ దిశా యాప్ ప్రతిఒక్కరి మొబైల్ ఫోన్‌లో ఉండాలని ఆపద సమయాలలో దిశా యాప్ ఉపయోగించి పోలీస్ సహకారం పొందాలని, ఆపద సమయంలో యాప్ వినియోగించి ఏవిధంగా రక్షణ పొందవచ్చో కూడా వివరించి, వారి మొబైల్ ఫోన్‌లో దిశ యాప్ డౌన్‌లోడ్, రిజిస్ట్రేషన్ చేయించామని, అదేవిదంగా ఈ దిశా యాప్ ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది మహిళలను పోలీసులు రక్షించారని, మహిళలకు ఈ యాప్ వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ, మహిళా పోలీసులు తదితరులు పాల్గొని దిశా యాప్ ప్రజల చేత డౌన్‌లోడ్ చేయించారు.

అయోధ్య స్వామి ఆశ్రమంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని 75 తాళ్లూరు గ్రామంలో శుక్రవారం అవధూత అయోధ్య స్వామి ఆశ్రమంలో మాస శివరాత్రి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు కే రాఘవ శర్మ పాల్గొని 6 గంటలకు గణపతి పూజతో ప్రారంభించి భక్తులచే మట్టితో శివలింగాన్ని ఏర్పాటు చేసి మహన్యాస పూర్వక రుద్రాభిషేకం స్వామివారికి అష్టోత్తర నామం బిల్వ పూజ పంచామృత అభిషేకాలు వివిధ రకాల పూజలు నిర్వహించి భక్తులచే గురు చరిత్ర పారాయణం లలితా సహస్రనామం అనంతరం భజన వలి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం కమిటీ నిర్వాహకులు తాటి రామకృష్ణ, కోటేశ్వరమ్మ, స్వతంత్ర భారతి సుబ్బారావు, వెంకయ్య, స్వామి, సాంబ్రాజ్య, సీతమ్మ, సాయి, తిరుపతి రెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులయ్యారు.

నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా చర్యలు

విశాలాంధ్రబ్యూరో-గుంటూరు : జిల్లాలో ఉపాధి హామీ పథకం పనులు నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా మండలాల ఎంపీడీఓలు, ఏపీఓలు సమన్వయంతో ప్రణాళికా ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశించారు. కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాల్‌లో ఉపాధి హామీ పథకం పనులు, జల జీవన్ మిషన్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణంపై ఎంపీడీఓలు, ఏపీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలాలలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను ఎంపీడీఓలు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జాబ్ కార్డ్ ఉన్న ప్రతి ఒక్కరికి వంద రోజులు పనులు కలిపించేలా ప్రణాళిక రూపొందించాలన్నారు. పనుల నిర్వహణలో వెనుకబడిన మండలాలపై డ్వామా అధికారులు, ఎంపీడీఓలు ప్రత్యేక దృష్టి పెట్టి ఏపీఓలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లతో పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమీక్షలో కొల్లిపర ఇన్‌చార్జ్ ఏపీఓ పనుల నిర్వహణపై సరైన వివరణ ఇవ్వకపోవడంపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేసి చర్యలు తీసుకోవలసినదిగా డ్వామ పీడీని ఆదేశించారు. అమృత్ సరోవర్ పథకంలో మంజూరు చేసిన పనులను నూరు శాతం వెంటనే పూర్తి చేయాలని, పూర్తి అయిన పనుల నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఉద్యాన పంటల ప్రోత్సాహానికి సంబంధించి జిల్లాలో రెండు వందల ఎకరాలలో అమలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జల జీవన్ మిషన్ పనులు వేగవంతం చేసి నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో నిర్మిస్తున్న ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. జేసీ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, డీఆర్వో కె.చంద్రశేఖర రావు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీపై దాడి చేసిన వారిని శిక్షించాలి

విశాలాంధ్ర-దుర్గి : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు, పల్నాడు జిల్లా ఎంపీపీల సంఘం అధ్యక్షులు యేచూరి సునీత సాయి శంకర్ విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాకినాడ జిల్లా రౌతులపూడి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన విజయలక్ష్మీపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఒక మండలానికి ప్రథమ పౌరురాలు, అందులోను ఒక మహిళపై దాడి చేయడం చాలా బాధాకరమన్నారు. మండలానికి ఎంపీపీగా ఉంటూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చైర్మన్‌కు ప్రోటోకాల్ పాటించకుండా హాస్పిటల్ ప్రారంభోత్సవానికి ఆహ్వానించకపోగా ప్రశ్నించిన ఎంపీపీ విజయలక్ష్మీపై దాడికి పాల్పడటం సరికాదన్నారు. ఎంపీపీ విజయలక్ష్మీపై దాడి చేసిన వారిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని, వారిపై ఎస్టీ, ఎస్సీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

విద్యా కానుక కిట్లు అందజేత

విశాలాంధ్ర-సత్తెనపల్లి : స్థానిక వావిలాలనగర్ పాఠశా లలో జగనన్న విద్యా కానుక కిట్లను స్థానిక మండల విద్యా శాఖ అధికారి అనంతారం శ్రీనివాసరావు 21 మంది విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తుని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన వస్తువులను అందిస్తున్నారని, అదేవిధంగా జగనన్న గోరుముద్ద, అమ్మఒడి కార్యక్రమాలను అమలు చేస్తూ విద్యార్థుల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్నారని బాగా చదువు కొని జగన్ మామ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. రాజుపాలెం మండలం విద్యాశాఖ అధికారి మల్లిఖార్జున శర్మ మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు నాడు నేడు ద్వారా అన్ని వసతులు కల్పిస్తున్నారని, ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా పాఠశాల ప్రారంభం నాటికి ఉపాధ్యాయులను నియమించారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వన్నూరు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బెల్లంకొండ నాగ సాయి ప్రసాద్, ఉప సర్పంచ్ ధనలక్ష్మి, డీలర్ రవిచంద్రన్, స్వామినాథన్ బాలసుబ్రమణ్యం, అంగన్‌వాడి టీచర్లు దమయంతి, యోగేశ్వరి, సీఆర్‌పీ శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల సెబ్ కార్యాలయంపై దాడి

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : పిడుగురాళ్ల సెబ్ కార్యాలయంపై శుక్రవారం అక్రమ మద్యం కేసులోని నిందితులు, వారి బంధువులు దాడి చేశారు. ఈ నెల 14వ తేదీ మాచవరం మండలం తురకపాలెంకి చెందిన షేక్ సమీర్ అనే వ్యక్తి వద్ద 33 తెలంగాణ మద్యం బాటిల్స్ పట్టుకొని అతనిని విచారించగా తెలంగాణ మద్యాన్ని మాచవరం మండలం చెన్నాయపాలెం గ్రామానికి చెందిన మెగవత్ నాగరాజు నాయక్, మెగవత్ గోపి నాయ క్‌లు అందించినట్లు తెలిపారు. సమీర్‌ని అరెస్టు చేసిన సెబ్ అధికారులు మెగావత్ నాగరాజు నాయక్, గోపి నాయక్‌లపై కూడా కేసు కట్టారు. విషయం తెలుసుకున్న నిందితులు మాకు సంబంధం లేకున్నా మాపై అక్రమంగా కేసు ఎలా కడతారని శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో ఇద్దరు నిందితులు వారి బంధువులతో కలిసి కార్యాలయంపై దాడి చేసి సెబ్ సిబ్బందితో పాటు అక్కడికి వచ్చిన సివిల్ పోలీసులని కూడా గాయపరిచారు. వారిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సెబ్ సీఐ కొండారెడ్డి తెలిపారు.

వైసీపీపై ధూళిపాళ్ళ బురదజల్లే యత్నం

విశాలాంధ్ర-పొన్నూరు : పొన్నూరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై మాజీ ఎమ్మెల్యే బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పొన్నూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు ఆరోపించారు. పొన్నూరు మండలం పచ్చల తాటిపర్రు గ్రామంలోని చర్చి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటేశ్వరరావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరికల కృష్ణమోహన్, వైసీపీ నాయకులు పువ్వాడ శ్రీనివాసరావు, వల్లంశెట్టి వెంకటేశ్వరరావు, ఏనుగుల నాగ శ్రీనివాసరావు, మల్లెల రాజు, కొల్లూరు శ్రీనివాసరావు, ఇందేటి వెంకటసుబ్బయ్య మాట్లాడారు. పచ్చల తాటిపర్రులో జరుగుతున్న అరాచక సంఘటనల వెనుక ఎవరు ఉన్నారన్నది అందరికీ తెలుసని, ఈ నెల 11వ తేదీన పొన్నూరు శాసనసభ్యులు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య జన్మదిన వేడుకల సందర్భంగా పచ్చలతాటిపర్రుకు చెందిన వైసీపీ నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సీఎం జగన్, ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, వైసిపి సానుభూతిపరుల ఫోటోలతో ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ ఫ్లెక్సీని రాత్రికి రాత్రి ఫ్లెక్సీ చించి వేయడం జరిగిందన్నారు. ఫ్లెక్సీ కోసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఈ సమస్య ను పెడత్రోవ పట్టించడానికి టీడీపీ వారు జండా దిమ్మెను పగలగొట్టుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలపై బురద చల్లుతున్నారని వారు ఆరోపించారు. వైసిపి నాయకులు దాసరి గోపాలకృష్ణయ్య, బుల్లెద్దు డేవిడ్, వల్లం శెట్టి ఏడుకొండలు, జిల్లా పేగు రాంబాబు, గేరా ఐజక్, కొత్తపల్లి దుర్గా, విప్పడపు సుకన్య, తదితరులు పాల్గొన్నారు.

హరగోపాల్‌పై దేశ ద్రోహం కేసు ఘోర చర్య

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : యావత్ పౌర సమాజం గౌరవించే వ్యక్తి గత ఐదు దశాబ్దాలుగా వివిధ విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకులుగా, ప్రొఫెసర్‌గా పని చేస్తున్న పౌర హక్కుల ఉద్యమ నాయకుడు హరగోపాల్‌పై దేశద్రోహం కేసు బనాయించడం ఘోరమైన చర్య అని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. సమాజానికి మంచి, చెడు చెప్పగలిగే మేధావిగా గౌరవింపబడే హరగోపాల్ లాంటి వారికే నల్లచట్టం బిగుసుకుంటే ఇక ఇతరుల పరిస్థితి ఏంటనే విషయాన్ని అభ్యుదయ వాదులు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది ఏదో ఒక కేసులో గుట్టుచప్పుడు కాకుండా రూపొందించిన ఎఫ్ఐఆర్‌లో ప్రొఫెసర్ హరగోపాల్ పేరు నిందితుడిగా ఉన్నదని ప్రస్తుతం దేశంలో అత్యంత వివాదాస్పదమైన నల్లచట్టంగా ఉన్న చట్ట వ్యతిరేక కార్యకలాపాల చట్టం ఉపా, సుప్రీంకోర్టు చేతనే విమర్శలు పొందిన రాజద్రోహంతో సహ అనేక చట్టాలు, సెక్షన్లు హరగోపాల్‌పై బనాయించారని ఆవేదన వ్యక్తంచేశారు.

CHANGE OF NAME

I, **Indela Pushpavathi (Old Name)**, S/o. Avula Reddy, resident of D.No.4-102, Ramireddypalem, Rompicherla Mandal, Palnadu District, Andhra Pradesh. I Changed My name to **INDELA BHASKARA REDDY (New Name)**. Hence Forth I will be known as **INDELA BHASKARA REDDY.**

స్థలం ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

దువ్వూరి ఏసు రాజు తండ్రి దేవిడ్ జాన్(లేట్) అను నేను పల్నాడు జిల్లా మాచర్ల మండలం మాచర్ల నివాసినైయున్నాను. అయితే గుంటూరు జిల్లా, గుంటూరు నగరం లోని కొరటిపాడు ఏరియాలో నేను హక్కుదారుడి గా ఉన్న డాక్యుమెంట్ నెంబర్ : **6817/1994** గా గల **261.77** గజాల స్థలానికి సంబంధించిన ఒరిజినల్ డాక్యుమెంట్లు రెండు నెలల క్రితం మా ఇంటికి పెయింటింగ్ వేస్తున్న సమయంలో కనిపించకుండా పోయినవి. ఎంత వెతికినను కనబడటం లేదు. నాకు సంబంధించిన డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికినయెడల **8500794445** నెంబర్ కు తెలియజేయగలరు.

క్యాన్సర్ వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అద్దంకి: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గ్రామీణ వైద్యుడు ఆర్ఎంపీ తాళ్ళూరి సత్యన్నారాయణకు రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో అద్దంకి పట్టణానికి చెందిన ప్రముఖ వైద్యులు రోటరీ చార్టర్ ప్రెసిడెంట్ డా,ఫణీంద్రబాబు శుక్రవారం రూ.40వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, సభ్యులు చుండూరి మురళీ సుధాకర్, చప్పిడి వీరయ్య, కొల్లా భువనేశ్వరి, రంగిశెట్టి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

ఐసెట్‌లో హర్షిణీ డిగ్రీ కాలేజి ప్రభంజనం

విశాలాంధ్ర-అద్దంకి : 2023 ఏపి ఐ సెట్ ఫలితాలలో అద్దంకి హర్షిణీ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తాచాటారు. కళాశాలకు చెందిన తిలక్ దత్త రాష్ట్ర స్థాయిలో 68వ ర్యాంకు, జిల్లా స్థాయిలో 1వ ర్యాంక్‌ను సాధించగా, గార్లపాటి దుర్గా నేహా రాష్ట్ర స్థాయిలో 376వ ర్యాంక్‌ను సాధించారు. వీరిరువురిని విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ అభినందనలు తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండల పరిధిలోని వాడరేవు, బుర్లవారిపాలెం, పిట్టువారి పాలెం, గవినివారి పాలెం, దేవినూతల, కాపూరివారి పాలెం, విజయనగర్ కాలనీలలో ఉన్న పోలింగ్ కేంద్రాలను చీరాల ఆర్‌డీఓ సరోజినీ, తహశీల్దార్ ప్రభాకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని వసతులను పరిశీలించారు. అవసరమైన చోట అన్ని వసతులు కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం గురించి పిల్లలను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బూత్ లెవెల్ ఆఫీసర్‌లు, వి.ఆర్.ఓ.లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు జగనన్న సంక్షేమం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : వైకాపా ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించి వారి అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నది అని చీరాల నియోజక వర్గ వైకాపా ఇంఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. నియోజక వర్గంలోని బుర్లవారి పాలెం పంచాయితీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగించారు. అనంతరం అక్కాయపాలెం పంచాయతీ యానాది సంఘంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా అక్కాయపాలెం సచివాలయం సిబ్బంది, వైకాపా నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లతో సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటికీ తిరుగుతూ లబ్ధిదారులను కలసి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కుల, మత, రాజకీయాలను చూడకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్న ఘనత జగనన్నకు దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు జంగిలి వేంకట రామారావు, తిమోతి, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్షలో చీరాల విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - చీరాల రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఇంజినీరింగ్, అగ్రికల్చర్, మెడికల్, ఫార్మసీ కోర్సుల ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలో చీరాల మండలం ఈపురుపాలెం గ్రామానికి చెందిన కొమ్మనబోయిన ప్రగతి 314వ ర్యాంకు సాధించి సత్తా చాటింది. పది, ఇంటర్‌లోనూ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించింది. ఇంటలోనే సాధన చేసి మంచి ర్యాంకు తెచ్చుకున్న ప్రగతిని తల్లిదండ్రులు సత్యనారాయణ, రజని అభినందించారు. అత్యుత్తమ ర్యాంకు సాధించినందుకు సహచర విద్యార్థులు, పెద్దలు అభినందనలు తెలిపి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-చెరుకుపల్లి: మండలంలోని రాజోలు పంచాయతీ ఉప్పాలవారిగ్రామానికి చెందిన 10వ తరగతి విద్యార్థిపై పెట్రోలు పోసి హత్య చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల నాసర్ జీ, బాపట్ల జిల్లా కన్వనర్ ముండ్ల. జాన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు దాటినా కూడా ఈ దేశంలో కులాహంకారం పట్టిపీడిస్తుందని అన్నారు. పదవ తరగతి చదువుతున్న విద్యార్థిపై కులహంకారంతో దూషించి అతనిని కర్రలతో కొట్టి, పెట్రోల్ పోసి చంపేయడంపై తీవ్రంగా మండిపడ్డారు. ఇలాంటి ఆకృత్యాలు సరికాదని, వీటిపై వెంటనే పోలీసులు తగిన విధంగా స్పందించాలన్నారు. సంఘటనకు పాల్పడినవారికి ఉరిశిక్ష పడేలా ఎస్పీ వకుల్ జిందాల్ కేసును దర్యాప్తు చేయాలన్నారు. ప్రభుత్వం సంఘటనపై స్పందించి బాధిత కుటుంబానికి సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు..

రమ్య మృతికి కారకులను అరెస్టు చేయాలంటూ ధర్నా

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని చిన్నారికట్ల గ్రామంలో మే నెల 27న రమ్య ఆత్మహత్యకు కారకులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ మండల కేంద్రమైన కొనకనమెట్ల బస్టాండ్ సెంటర్లో శుక్రవారం దళిత సంఘాలు ప్రజా సంఘాలు రమ్య కుటుంబ సభ్యులు బంధువులు ధర్నా నిర్వహించారు. బీఎస్పీ ఇన్చార్జి దళిత సైన్యం జిల్లా అధ్యక్షుడు సంద్రపాటి కాలేబు మాది జనాభాల నాగయ్య ఆధ్వర్యంలో 100 మందికి పైగా రోడ్డు పై బైఠాయించి ధర్నా నిర్వహించారు. రమ్య ఆత్మహత్యకు కారకులైన నిందితులను అరెస్టు చేయాలని దళితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన సస్పెండ్ చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఇంతలో మార్కాపురం నుంచి ఒంగోలు వెళ్తున్న సబ్ కలెక్టర్ సేతు మాధవన్ ధర్నా వద్దకు వచ్చి మీకు న్యాయం జరిగేలా చూస్తానని ఎస్ఐ దీపిక సబ్ కలెక్టర్ హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాలు ప్రజాసంఘాల నాయకులు రమ్య కుటుంబ సభ్యులు బంధువులు పాల్గొన్నారు.

నేడు అంకాలమ్మ దేవత తిరుణాల

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండల కేంద్రమైన కొనకనమిట్లలో కొలువై ఉన్న అంకాలమ్మ దేవత తిరునాళ్ల నేడు శనివారం అత్యంత వైభవంగా జరగనుంది. తిరుణాల సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. కొనకనమిట్ల మండలంతో పాటు పొదిలి మార్కాపురం దొనకొండ దర్శి మండలాలతో పాటు విజయవాడ గుంటూరు నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అంకాలమ్మ దేవతను దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారు. తిరుణాల సందర్భంగా శనివారం రాత్రికి వైసీపీ ఆధ్వర్యంలో రెండు విద్యుత్ ప్రభలు టిడిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్తు ప్రభ ఇండిపెండెంట్ ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభను ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ప్రభలపై పాట కచేరీలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహిం చేందుకు సర్వం సిద్ధం చేశారు. తిరునాళ్లలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా దర్శి డిఎస్పి అశోక్ వర్ధన్ ఆధ్వర్యంలో సీఐ రామ కోటయ్య పర్యవేక్షణలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

రహదారి ప్రమాదాలను అరికట్టాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : రహదారులపై ప్రమాదాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా ఆదేశించారు. జిల్లా స్థాయి రహదారి భద్రత కమిటీ సమావేశం శుక్రవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై జరుగుతున్న ప్రమాదాలను అధికారులు అరికట్టాలని చెప్పారు. గడిచిన మే నెలలో జిల్లావ్యాప్తంగా రహదారులపై జరిగిన ప్రమాదాలలో 30 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. ప్రమాదాలలో మృతుల సంఖ్య పెరుగుతుంటే అధికారులకు చలనం ఉండదా అంటూ నిలదీశారు. బాపట్ల జిల్లాలో బ్లాక్ స్పాట్స్ గుర్తించినప్పటికీ ఆ ప్రాంతాలలో ప్రమాదాలు నివారించలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. బ్లాక్ స్పాట్స్ వద్ద యుద్ధ ప్రాతిపదికన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆ ప్రాంతాలలో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాన్ని జిల్లాలో మరింత విస్తృతం చేయాలన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కింద జిల్లావ్యాప్తంగా జనవరి నుంచి మే వరకు 242 కేసులు నమోదు అయ్యాయని, రూ.8.27 లక్షల జరిమానాలు విధించామన్నారు. రహదారి ప్రమాదాలలో క్షతగాత్రులకు తక్షణమే వైద్యం అందించడానికి జిల్లాలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రధానంగా అద్దంకి నామ్ రహదారిపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. అద్దంకి పట్టణం వెలుపల జరుగుతున్న రహదారి ప్రమాదాల నివారణపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా వాహనాల డ్రైవర్ల కోసం విశ్రాంతి స్థలాన్ని కేటాయించాలన్నారు. ఇందుకోసం భూసేకరణ ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు. చిన్నగంజాం బ్రిడ్జి వద్ద రహదారి కుంగడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు గుర్తించామని అధికారులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. తక్షణమే మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. ఏ.ఎస్.పి టి. మహేష్ బాబు, ఆర్.టి.ఓ చంద్రశేఖర్రెడ్డి, జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు

అర్హులైన మీడియా ప్రతినిధులందరికి అక్రిడిటేషన్ కార్డులు అందజేస్తామని జిల్లా కలెక్టరు పి.రంజిత్ బాషా తెలిపారు. అక్రిడిటేషన్ జిల్లా స్థాయి కమిటి తొలి సమావేశం శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్లో జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు అనుసరించి అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని చెప్పారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 264 దరఖాస్తులు వచ్చాయన్నారు. ధృవీకరణపత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులను గుర్తించామన్నారు. జి.ఓ నెం.38 అనుసరించి జిల్లా కమిటీ పలు నిర్ణయాలు తీసుకుందని కలెక్టరు వివరించారు. తొలివిడతలో ప్రింట్ మీడియా నుండి 125 మందికి, ఎలక్ట్రానిక్ మీడియా నుంచి 82 మంది ప్రతినిధులకు అక్రిడిటేషన్లు జారీ చేస్తున్నట్లు కలెక్టరు ప్రకటించారు. అక్రిడిటేషన్లు పొందిన మీడియా వారికి బస్ పాస్‌లు అందజేస్తామన్నారు. బాపట్ల జిల్లాగా ఏర్పడిన నేపథ్యంలో జిల్లాలోని మీడియా ప్రతినిధులకు ఉమ్మడి జిల్లాలో ప్రయాణించుటకు బస్ పాస్ పరిమితులు ఉంటాయని తెలిపారు. గతంలో మాదిరిగా

రైల్వే పాస్లు మంజూరు చేయించాలని కమిటీలోని మీడియా ప్రతినిధులు కలెక్టరు దృష్టికి తెచ్చారు. పూర్వం మాదిరిగానే మీడియా ప్రతినిధులకు రైల్వే పాస్లు ఇవ్వాలని కమిటి ఏకగ్రీవంగా తీర్మానిస్తూ రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపాలని కలెక్టరు తెలిపారు. సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులు కె.సుభాషిణి, కమిటీ సభ్యులైన వైద్య ఆరోగ్య శాఖాధికారిణి ఎస్.విజయమ్మ, గృహనిర్మాణ శాఖ అధికారి ప్రసాద్, రైల్వేశాఖ బాపట్ల స్టేషన్ మేనేజర్ కె.మీనా, చీఫ్ బుకింగ్ సూపర్వైజర్ ఏడుకొండలరావు, ఆర్.టి.సి డి.ఎమ్ టి.శ్రీనివాసరావు, కార్మికశాఖ అధికారి రామకృష్ణ, డివిజనల్ పౌర సంబంధాల అధికారి టి.మోహన్ రాజు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

20న మహాధర్నా జయప్రదం చేయండి: జేబీ శ్రీధర్

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : కార్మికుల హక్కుల సాధన కోసం ఈ నెల 20న విజయవాడలో జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జేబీ శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు జగన్ గ్రహణం పట్టిందన్నారు. 2006లో ప్రారంభమైన సంక్షేమ బోర్డు అప్పటి పాలకులు రాష్ట్రంలో 22 లక్షల మందిని నమోదు చేసుకొని వారికి గుర్తింపు కార్డులు ఇచ్చి 11 రకాల సౌకర్యాలు ఇచ్చారన్నారు. సీఎం జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం లేబర్ కమిషన్ ద్వారా సర్క్యులర్ నెం 1214 జారీ చేసి భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా ఎటువంటి సౌకర్యాలు ఇవ్వొద్దని ఆదేశాలు అమలు చేయడం దుర్మార్గమన్నారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క క్లైయిమ్ కూడా ఇవ్వలేదని దీనికి తోడు గుర్తింపు కార్డులు కూడా ఆపేశారన్నారు. రాష్ట్రంలో 32 వేల క్లైములు పెండింగ్లో ఉన్నాయని సంక్షేమ బోర్డులోని డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు మూడు దఫాలుగా దాదాపు రూ. 1600 కోట్లు వాడుకుందన్నారు. భవన నిర్మాణ కార్మికులు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 110 సెస్ 1 శాతం బిల్డర్ల వద్ద వసూలు చేసిన డబ్బులు భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా పవర్ కార్పొరేషన్‌కు ఎలా దారి మళ్లిస్తారని ప్రశ్నించారు. కేంద్ర కార్మిక సంఘాలు, భవన నిర్మాణ కార్మికుల యూనియన్లు ఎన్నిసార్లు అడిగినా సరైన సమాధానం రావడం లేదన్నారు. జీవో నెంబర్ 17 ద్వారా వాడుకున్నామని అధికారులు చెబుతున్నారని ఇది ఎలా సాధ్యమని ప్రశ్నించారు. పార్లమెంట్‌లో చేసిన చట్టానికి రాష్ట్ర ప్రభుత్వం సొంత జీవోలు తెచ్చి వాడుకునే అధికారం ఎలా ఉంటుందన్నారు. ఇటీవల కార్మిక సంఘాల నాయకులు సమాచార చట్టం ద్వారా బోర్డులో ఎంత సొమ్ము ఉన్నదని అడిగితే కార్మిక శాఖ అధికారులు రూ. 930 కోట్లు ఉన్నావని రాతపూర్వకంగా ఇచ్చారన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు షేక్ కరిముల్లా మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భవన నిర్మాణ కార్మికులపై పగపట్టినట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ఇసుక కొరత వల్ల పనులు లేక పూట గడవక అప్పులపాలై 32 మంది కార్మికులు ఆత్మహత్య చేసుకున్నారని ప్రభుత్వం ఒక్క పైసా కూడా సాయం చేయలేదన్నారు. ప్రభుత్వమే ఇసుక వ్యాపారం చేస్తూ వేలకోట్లు కొల్లగొడుతున్నారన్నారు. కరోనా సమయంలో లాక్‌డౌన్ వలన పనులు లేని కారణంగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయాలని ఆదేశాలు ఇచ్చినా రాష్ట్రంలో కార్మికులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3 వేలు సాయం చేశారన్నారు. నిర్మాణ సామాగ్రి స్టీలు, సిమెంటు, కలప, పెయింట్, ఎలక్ట్రికల్ వస్తువులు అన్ని విపరీతంగా పెరిగాయని సిమెంట్ కంపెనీలు సిండికేట్‌గా మారి ధరలు పెంచడానికి ప్రభుత్వమే కారణమన్నారు. రాష్ట్రంలో ఉన్న ఏకైక ఉక్కు కర్మాగారం విశాఖ ఉక్కును కూడా ప్రైవేటీకరణ చేసి స్టీల్ ధర కూడా పెంచడానికి పూనుకున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటానికి ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మికులు సిద్ధమయ్యారని విజయవాడలో జరుగు మహాధర్నాకు రాష్ట్ర నలుమూలల నుండి కార్మికులు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు గాలి దావీదు, తోపరి వీరాస్వామి, కట్టుపల్లి హనోకు, మద్దాల మహేష్, గాబేలు తదితర కార్మికులు పాల్గొన్నారు.

చేనేతరంగానికి పూర్వవైభవం వైసీపీ ఘనతే..

ఆప్కో రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి

విశాలాంధ్ర - చెరుకుపల్లి : చేనేత రంగానికి గతంలో ఏ ప్రభుత్వం ఇవ్వనంత చేయూతనిచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆప్కో రాష్ట్ర అధ్యక్షులు గంజి చిరంజీవి అన్నారు శుక్రవారం అయిన ఆరుంబాక చేనేత సహకార సంఘాన్ని సందర్శించి రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు అందిస్తున్న పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతన్న హస్తం ద్వారా రాష్ట్రంలో ఉన్న 82,000 మంది చేనేత కార్మికులకు ఒక్కొక్కరికి 24 వేల రూపాయలు అందించడం చారిత్రకమైన కార్యక్రమం అన్నారు. కరోనా కష్టకాలంలో కార్మికులకు ఉపాధి లేక అల్లాడిపోతున్న తరుణంలో ఈ సొమ్ము వారికి ఎంతో బాసటగా నిలిచిందన్నారు. అలాగే సహకార సంఘాల వద్ద ఉన్న వస్త్రాల నిల్వలను వెంటనే కొనుగోలు చేసే కార్యక్రమాన్ని చేపడుతున్నామన్నారు. గతంలో సంఘాలకు ఉన్న బాకీలను కూడా చెల్లించే కార్యక్రమం ఉంటుందన్నారు. చేనేత కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా మరణించిన 330 మంది గాను ఒక్కొక్క కుటుంబానికి రూ. 12500 చొప్పున చెల్లిస్తున్నట్లు ఆయన తెలిపారు. రానున్న కాలంలో ఈ మొత్తాన్ని 25 వేల రూపాయలుగా అందిస్తామన్నారు. అలాగే కార్మికులకు ప్రస్తుతం అందిస్తున్న మజూరి కంటే ఎక్కువగా చెల్లించబోతున్నట్లు తెలిపారు. చేనేత రంగానికి కొత్త ఊపిరిలూది సంస్థల బలోపేతానికి కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చేనేతలో ప్రస్తుతం మార్కెట్లో నడుస్తున్న వస్త్రాలకు దీటుగా సహకార సంఘాలు తయారు చేయాలన్నారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం చిరంజీవిని దుశ్శాలువలు పూలమాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆరుంబాక చేనేత సహకార సంఘం అధ్యక్షులు దివి రాంబాబు రేపల్లె సంఘు అధ్యక్షులు శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

ఉద్యమంలా 'దిశా'యాప్

- సిబ్బందిని అభినందించిన ఎస్పీ వకుల్‌జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : ఆపత్కాల సమయంలో అండగా ఉండేందుకు ప్రభుత్వం తీసుకువచ్చిన దిశాయాప్ ప్రతి ఒక్కరి ఫోన్‌లో ఉండేవిధంగా ప్రజలకు అవగాహన కల్గించి పోలీస్ సిబ్బంది ఉద్యమంలా డౌన్‌లోడ్ చేయించారు. దీంతో జిల్లాలో దిశాయాప్ డౌన్‌లోడ్ చేసుకున్న ప్రజల సంఖ్య 3.61కి చేరుకుంది. గత రెండురోజులుగా చేపట్టిన మెగా డ్రైవ్‌లో 25,926 ఫోన్‌లలో దిశాయాప్‌ను డౌన్‌లోడ్ చేశారు. రాష్ట్రంలోని రికార్డు స్థాయిలో డౌన్‌లోడ్ చేసినట్లు పోలీస్ గణాంకాలు చెపుతున్నాయి. ఎస్పీ జిందాల్ ఆదేశాలతో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ,వార్డు సచివాలయ మహిళా పోలీసులు సంయుక్తంగా వారి పరిధిలోని గ్రామాలు, బస్టాండ్, రైల్వే స్టేషన్, ముఖ్యమైన కూడళ్ళు, కాలేజీలు, స్కూల్‌లలో విద్యార్థులకు, ప్రజలకు దిశ యాప్ గురించి విస్తృత అవగాహన కల్పించి దిశ యాప్ డౌన్లోడ్ చేయించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ దిశ యాప్ అపదలో ఉన్నపుడు తక్షణం రక్షణ పొందేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆపదలో ఉన్న వ్యక్తులకు దిశ యాప్ ఒక రక్షణ కవచంలా ఉపయోగపడుతుందన్నారు. దిశ ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు మీ వద్దకు వచ్చి ఆదుకుంటారని తెలిపారు. ఒంటరిగా ఆటోలు, క్యాబ్‌లలో ప్రయాణించే మహిళలు ట్రాక్ మై ట్రావెల్ (ఠీఖఎఎ ఎం ఠీఖజవఠీ) ఆప్షన్ వినియోగించుకుంటే, వారు వెళ్లే రూట్‌ను ట్రాక్ చేస్తామన్నారు. ఆ వాహనం సరియైన మార్గంలో వెళ్ళనిచో వెంటనే సంబంధిత ప్రాంతపు పోలీసులను అప్రమత్తం చేస్తుందన్నారు. స్మార్ట్ ఫోన్ వినియోగించే ప్రతి ఒక్కరు దిశ యాప్ డౌన్లోడ్ చేసుకోని సక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. దిశ యాప్ కేవలం మహిళలకు మాత్రమే కాదు, ప్రతి ఒక్కరికి ఉపయోగపడే సమాచార వ్యవస్థ దిశ యాప్‌లో ఉన్నదని జిల్లా ఎస్పీ తెలిపారు. దిశ యాప్‌ను ప్రజలకు చేరువ చేయడానికి రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన దిశ యాప్ మెగా డ్రైవ్‌లో జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ వార్డు సచివాలయ మహిళా పోలీసులు విశేషంగా కృషిచేసి తీవ్రమైన ఎండను కూడా లెక్క చేయకుండా నిరంతరం జిల్లా ప్రజలకు దిశ యాప్ గురించి అవగాహన కల్పించారన్నారు. రాష్ట్రంలోనే బాపట్ల జిల్లా మెరుగైన స్థితిలో ఉండటం హర్షణీయమని సిబ్బంది పనితీరును అభినందిస్తున్నామన్నారు. అధిక సంఖ్యలో దిశ యాప్‌లు రిజిస్ట్రేషన్స్ చేసిన వ్యక్తులను గుర్తించి ప్రశంసా పత్రాలు అందజేస్తామన్నారు.

పశుపోషకులకు వరం 'వైఎస్సార్ పశు బీమా'

విశాలాంధ్ర - నిజాంపట్నం : పశుపోషణపై ఆధారపడిన పశుపోషకులకు ఆపత్కాలంలో ఆర్థికంగా ఆదుకొనుటకు వైఎస్సార్ పశు బీమా పథకం వరం లాంటిదని రేపల్లె మండల పశువైద్యాధికారి డాక్టర్ ఏ.ప్రవీణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం అయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో చిన్న, సన్న కారు రైతులు పశుపోషణ పై ఆధారపడి జీవనం సాగిస్తుంటారని ముఖ్యంగా పాడి పశువులు, గొర్రెలు, మేకల పెంపకం ద్వారా జీవనోపాధి పొందుతూ ఉంటారని చెప్పారు.అటువంటి పశువులు, గొర్రెలు, మేకలు ప్రమాదవశాత్తు మరణిస్తే పశుపోషకులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పశు బీమా పథకాన్ని ప్రవేశపెట్టిందని చెప్పారు.వరదలు, తుఫానులు, పిడుగు పడి పశువులు చనిపోవుట, పాముకాటు, అడవి జంతువుల దాడి, అగ్ని ప్రమాదము, రోడ్డు - రైలు ప్రమాదము, పశువులు జబ్బు చేసి చనిపోవుట మొదలగు సందర్భాలలో వైఎస్సార్ బీమా పథకం వర్తిస్తుందన్నారు. పశువులకు బీమా చేయించునపుడు బ్యాంక్ పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తో పాటు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్నవారు తమ బియ్యం కార్డు, ఎస్సీ - ఎస్టీ లబ్ధిదారులు కుల ధృవీకరణ పత్రములు తీసుకువెళ్లాలని చెప్పారు.నాటు గేదెలకు, ఆవులకు రూ.15 వేలు, సంకరజాతి పశువులకు, జాతి పశువులకు రూ.30 వేలు నుంచి రూ. 1,20,000 వరకు ఇన్సూరెన్సు చేసుకునే అవకాశం వర్తిస్తుందని చెప్పారు. పశువు, గొర్రె, మేక, పంది మరణించిన వెంటనే దగ్గరలోని రైతు భరోసా కేంద్రము నందు పశువైద్య సహాయకునకు లేదా పశువైద్యాధికారికి లేదా 1962 కు కాల్ చేసి తెలియజేయాలని తెలిపారు.పశువుకు, గొర్రెకు, మేకకు, పందికి ఖచ్చితంగా చెవిపోగును వేయించాలని, చెవిపోగు లేనిచో బీమా రాదు అన్నారు.ఒక వేళ చెవిపోగు పడిపోయినచో వెంటనే దగ్గరలోని రైతు భరోసా కేంద్రమునందు గాని లేదా పశువైద్యశాల నందు గాని తెలియపరచి కొత్త చెవిపోగు వేయించుకొని నమోదు చేయించుకోవాలన్నారు. బీమా చేయించిన పశువును అమ్మిన యెడల వెంటనే 7 రోజులు లోపు బీమా కంపెని వారికి తెలియపరచి బీమా పాలసీని కొనుగోలుదారుని పేరు పై నమోదు చేయించుకోవాలని అయన సూచించారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

విద్యాభివృద్ధికి సీఎం జగన్ కృషి: కోన

విశాలాంధ్ర - పిట్టల వానిపాలెం : విద్యాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. మండలంలోని చందోలు నీలి బంగారయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు నియోజకవర్గ స్థాయిలో అత్యధిక మార్కులు సాధించి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన షేక్ ఖదిరా, షేక్ జాస్మిన్‌లకు శుక్రవారం ఎమ్మెల్యే కోన రఘుపతి సత్కరించి వారికి ప్రథమ బహుమతి రూ.15 వేలు, ద్వితీయ బహుమతి రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి సీఎం కృషి చేస్తున్నారని చెప్పారు. కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఏకైక సీఎం వైఎస్ జగన్ అని చెప్పారు. తల్లిదండ్రులకు పిల్లల చదువులు భారం కాకూడదనే అమ్మ ఒడి పథకం కింద ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు జగనన్న విద్యా కానుక కిట్లలలో వారికి అవసరమైన అన్ని వస్తువులను ప్రభుత్వమే ఉచితంగా సమకూరుస్తుందని అదేవిధంగా జగనన్న గోరుముద్ద పథకం కింద విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందిస్తున్నారని తెలిపారు. ప్రతి విద్యార్థీ జగనన్న విద్యా కానుక కిట్లను సద్వినియోగం చేసుకోని, ఉన్నత చదువులు చదవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్డీవో రవీంద్ర, డీఈవో రామారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె. మురళీధరరావు, పాఠశాల ఫస్ట్ అసిస్టెంట్ ఏనా డి.ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు హాజరయ్యారు.

క్రీడాకారునికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - చీరాల : క్రీడలలో రాణించి చీరాలకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఐ.బాబురావు అన్నారు. శుక్రవారం చీరాల రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్‌క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ సామాజిక భవనంలో పందిళ్ళపల్లికి చెందిన అథ్లెటిక్స్ క్రీడాకారుడు రాయిని ప్రదీప్ నాయుడుకు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబురావు మాట్లాడుతూ అక్టోబర్ నెలలో జార్కండ్ రాష్ట్రంలో జరిగే క్రీడలలో పాల్గొనేందుకు గచ్చిబౌలి క్రీడల స్టేడియంలో శిక్షణ తీసుకునేందుకు రూ. 25 వేలు ఆర్థిక సహాయం చేయమని క్లబ్‌లను, కోరినందువలన రోటరీ సభ్యులు, ఇన్నర్ వీల్ క్లబ్ ప్రెసిడెంట్ సుభాషిణి సహకారంతో రూ.10 వేలు ఆర్థిక సహాయం అందజేసామని అన్నారు. ఒకప్పుడు క్రీడాకారుడిగా రన్నింగ్, హై జంప్, లాంగ్ జంప్‌లలో చాలా బహుమతులు సాధించారని, మీరు కూడా బాగా కష్టపడి 100మీటర్ల రన్నింగ్‌లో ఆ ఒక్క సెకన్ తేడాను కూడా అధిగ మించి ప్రైజ్‌తో చీరాలకు మంచి పేరు తేవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బాల వెంకటేశ్వరరావు, పోలుదాసు రామకృష్ణ, యస్వి స్వామి, సుభాషిణి, చీరాల కృష్ణమూర్తి, వలివేటి మురళీకృష్ణ, జివై ప్రసాద్, యజ్ఞ నారాయణ, లక్ష్మి, నళినీ, పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

మోదీ నియంతృత్వ పాలన తిప్పికొట్టాలి

- భారత్ బచావో కార్యదర్శి దుడ్డు ప్రభాకర్

విశాలాంధ్ర - బాపట్ల : మోడీ ప్రధాని మోడీ నియంతృత్వ పోకడలను సమర్ధవంతంగా తిప్పికొట్టేందుకు ప్రజలంతా ఏకమవ్వాలని భారత్ బచావో రాష్ట్ర కార్యదర్శి దుడ్డు ప్రభాకర్ పిలుపునిచ్చారు. పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో శుక్రవారం భారత్ బచావో - బిజెపి హటావో నినాదంతో జిల్లా మహాసభ జరిగింది. అంబేద్కర్ యువజన సేవా సంఘం నాయకులు గుదే రాజారావు ఈ సభకు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా దుడ్డు ప్రభాకర్ మాట్లాడుతూ దానికి స్వాతంత్రం వచ్చాక నరేంద్ర మోడీ లాంటి నియంత ప్రధానిని ఇంతవరకు చూడలేదన్నారు. మోడీ పాలనలో దేశం 50 ఏళ్లు వెనక్కి వెళ్ళిందన్నారు. కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాస్తూ పేదలను మోడీ సర్కార్ ముక్త తిప్పలు పెడుతుందని ప్రభాకర్ విమర్శించారు. మహానీయుడు అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని తోట్లు పొడవడమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా మోడీ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. మోడీని ప్రధాని పదవి నుంచి గద్దె దించే వరకు భారత్ బచావో కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. కన్వీనర్ గుదే రాజారావు మాట్లాడుతూ దళితులపై నానాటికి దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని.. ఎన్ని ప్రభుత్వాలు మారినా వారికి సరైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మేలు చేసే వ్యక్తిని దేశ ప్రధానిగా ఎన్నుకుంటే మంచిదని సూచించారు. జిల్లావ్యాప్తంగా పలువురు దళిత సంఘాల నేతలు ఈ సదస్సులో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల మోహన్ రావు అందె శ్యామ్, దుడ్డు విజయ్ సుందర్, నాగమల్లేశ్వర రావు పాల్గొన్నారు.

విద్యార్థులకు జగనన్న కిట్ల అందజేత

విశాలాంధ్ర - వేటపాలెం : మండల పరిధిలోని చల్లారెడ్డి పాలెం గ్రామపంచాయతీ కొణిజేటి రోశయ్య కాలనీలో జగనన్న దీవెన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వేటపాలెం జడ్పిటిసి బండ్ల తిరుమల దేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నోట్ బుక్స్, జగనన్న కిట్స్ , నూతనంగా చేరిన విద్యార్థిని విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బదిలీపై వెళుతున్న దేటా ప్రేమ్ సాగర్,జి. అరుణ, ఎస్ అన్నపూర్ణలను ఘనంగా సన్మానించారు. నూతన పాఠశాలలకు ఉపాధ్యాయులు వచ్చిన ఖాదరున్నిసా, అరుణ, శ్రీనివాసరావు, జ్యోతి, కరుణ శ్రీ, లను స్కూల్ కమిటీ చైర్మన్ పలమర్తి తారక రామారావు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. బుర్ర సాంబశివరావు, టీ. కాశీచంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

తగ్గని భానుడి 'భగభగలు'

విశాలాంధ్ర-ఒంగోలు : రోజురోజుకు జిల్లాలో ఎండల తీవ్రత పెరుగుతుంది. ప్రతి రోజు 43 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉదయం 8 గంటల నుండే ఎండలు ప్రజలను భయపెడుతున్నాయి. సాయంత్రం ఏడు గంటలకు కూడా వేడిగాలులు తగ్గటం లేదు. దీంతో ప్రజలను ఇంటిని వదిలి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు. పట్టణ ప్రాంతాలలో ఉదయం 11 గంటల నుండే రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ప్రజలు ఎవ్వరూ రోడ్లపైకి రావటం లేదు. సాయంత్రం, ఉదయం వేళల్లోనే తమ పనులు ముగించుకుంటున్నారు. ఎక్కువ భాగం ఇంటికే పరిమితమై కూలర్ల కింద, ఏసీల మాటున సేదతీరేందుకు ప్రయత్నిస్తుండగా, ఇవిలేని పేదలు మాత్రం ఎండ తీవ్రతకు అల్లాడుతూ చెట్ల నీడన సేద తీరేందుకు ప్రయత్నిస్తున్నారు. అయితే ఇదే సమయంలో విద్యుత్ కోతలు కూడా విధించటంతో ప్రజలు ఏం చేయాలో పాలుపోని పరిస్థితిలో ఉన్నారు. ఈనెల 12 వ తేదీ నుండి జిల్లాలో పాఠశాలలు కూడా పునఃప్రారంభించారు. ప్రభుత్వం వారం రోజుల పాటు ఒంటిపూట బడులు నిర్వహించాలని చెప్పారు. అయితే ఉదయం 8 గంటల నుండే ఎండల తీవ్రత అధికంగాఉండటంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లితండ్రులకు ఏం చేయాలో పాలుపోవటం లేదు. ఎండ తీవ్రత కారణంగా హాజరు శాతం గణనీయంగా తగ్గింది. పాఠశాలల ప్రారంభ తేదీని మరి కొద్దిరోజుల పాటు వాయిదా వేసి ఉంటే బాగుండేదని విద్యార్థుల తల్లితండ్రులు అభిప్రాయపడుతున్నారు. ఎండ తీవ్రత కారణంగా చిరు వ్యాపారుల దారుణంగా మారింది. కేవలం ఉదయం 10గంటల సమయం వరకు మాత్రమే వ్యాపారాలు చేసుకుంటూ ఇంటిబాట పడుతున్నారు. తిరిగి సాయంత్రం ఆరు గంటల తర్వాత తిరిగి వ్యాపారం చేసుకుంటున్నారు. ఎక్కువ సమయం వ్యాపారాలు చేయని కారణంగా, ఎండ కారణంగా వ్యాపారాలు కూడా మందగించిన కారణంగా తమకు కనీసం కూలి కూడా గిట్టుబాటు కావటం లేదని చిరు వ్యాపారులు వాపోతున్నారు. చిన్నారులు,వృద్ధులు కేవలం ఇంటికే పరిమితమవుతున్నారు. త్వరగా వర్షాలు పడి వాతావరణం చల్లబడాలని ప్రజలకు కోరుకుంటున్నారు.